# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం 8 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్




### యూపీ సీఎం యోగి
## నెల్లూరు పర్యటన..


స్వర్ణ భారత్ ట్రస్ట్ రజతోత్సవాలకు హాజరైన యూపీ సీఎం యోగి

నెల్లూరులో ఘన స్వాగతం పలికిన మంత్రులు నారాయణ, సత్యకుమార్

అక్షర విద్యాలయంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలన

శిక్షణ పొందుతున్న యువతతో ముఖాముఖి నిర్వహించిన ఆదిత్యానాథ్

ట్రస్ట్ సేవలను, విద్యాసంస్థల నిర్వహణను ప్రశంసించిన యూపీ సీఎం




### వైసీపీ ఫేక్ ప్రచారంపై
# చంద్రబాబు సీరియస్..



- నేతలకు కీలక ఆదేశాలు
- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం
- సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం సంతోషంగా ఉందని అన్నారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ వివరాలు2లో..

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలి'..

స్పీకర్ వ్యాఖ్యలపై అసెంబ్లీలో రేవంత్ ఫైర్!

ఎమ్మెల్యేని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం

స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య

బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు




## ఇస్రో ప్రైవేటీకరణ జరగదు'..



ఇస్రో ప్రైవేటీకరణపై ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలకు ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ తెరదించారు. ఇస్రోను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని చెప్పారు. ఉద్యోగుల్లో నెలకొన్న వివరాలు2లో..

### మహిళలను
## అవమానిస్తే కఠిన చర్యలు'..

డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు

అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం

స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య



తమిళనాడు:మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదని తమిళ్‌నాడు ముఖ్యమంత్రి విజయ్ హెచ్చరించారు. భావప్ర కటనా స్వేచ్ఛను ఎలా ఉపయోగించుకుం టున్నామో ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకో వాలని సూచించారు. మహిళలను కించపరిచేలా మాట్లాడడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నటి త్రిషను ఉద్దేశించి ఉదయనిధి స్టాలిన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై దుమారం కొనసాగుతోన్న వేళ.. శాసనసభలో సీఎం దీనిపై పరోక్షంగా స్పందించారు. ఈ సందర్భంగా విపక్ష నేతల వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు"కొందరు మాట్లాడేటప్పుడు ద్వంద్వార్థం వచ్చే పదాలను ఉపయోగిస్తున్నారు. దాన్ని ప్రజలందరూ గమనిస్తు న్నారు. మనందరి ఇళ్లలోనూ తల్లి, అక్కాచెల్లెళ్లు ఉన్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని విజ య్ తెలిపారు. ఉదయనిధి స్టాలిన్ పేరు ప్రస్తావిం చకుండానే ఆయన దీనిపై తీవ్రంగా హెచ్చరించారు. "దీన్ని రాజకీయకోణంలో చూడొద్దు. ఇదే అసెం బ్లీలో జయలలిత ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నారో మనమంతా చూశాం. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. కాకపోతే మనం మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తుంటారని గుర్తుంచుకోవాలి" అని విజయ్ వివరాలు2లో..

# ఢిల్లీ ప్రమాదంపై దుమారం..

- కమిషనర్‌పై వేటు వేయాలంటూ డిమాండ్లు
- ఢిల్లీలో ఐదంతస్తుల హాస్టల్ భవనం కూలి ఏడుగురు విద్యార్థులు మృతి
- అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ వైఫల్యమంటూ తీవ్ర విమర్శలు
- ఎంసీడీ కమిషనర్ సంజీవ్ ఖీర్వార్ రాజీనామా చేయాలని డిమాండ్
- గతంలో కుక్క వాకింగ్ వివాదంలో చిక్కుకున్న అధికారి ఈయనే
- తాజా ఘటనతో మరోసారి వార్తల్లో నిలిచిన సంజీవ్ ఖీర్వార్




## మహిళా నేతలపై పోలీసుల తీరుపై సబిత ఆగ్రహం.




మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారన్న సబిత

కేటీఆర్ అడ్డుకోకపోయి ఉంటే అక్కడే పడేసి తొక్కేసే వారని ఆవేదన

హక్కుల కోసం ప్రశ్నిస్తే ఉ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపాటు

హైదరాబాద్: అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై అభ్యంతరకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది కేవలం తమకు జరిగిన పరాభవం కాదని, మొత్తం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన తీవ్ర అవమానమని నిప్పులు వివరాలు2లో..

### నేటి నుంచి తెలంగాణ
## అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు సభ సమావేశాలు ప్రారంభమవుతాయి. సభ ప్రారంభంలోనే ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగనుంది. సభ ముందుకు మూడు కీలక నివేదికలు రానున్నాయి. ఖూా 2024-25 ఆడిట్ నివేదికను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టనున్నారు.అలాే ఆడిట్ నివేదిక కూడా సభ ముందుకు రానుంది. హైదరాబాద్ మెట్రోకు వివరాలు2లో..

### ఎమ్మెల్యేలకు హైకోర్టు రక్షణ..
## పోలీసులు అడ్డుకోకూడదు!

- అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని పోలీసులకు ఆదేశం
- నిబంధనల ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టీకరణ
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై విచారణ జరపాలని ఉత్తర్వులు
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని డీజీపీకి సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి వివరాలు2లో..

## డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన వాహనం: 12 మంది మృతి

ఉత్తర్‌ప్రదేశ్ ఓ పికప్ వాహనం డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన ఘటన ఉత్తర్‌ప్రదేశ్ (ఖూ)లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 12మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 32 మంది ప్రయాణికులతో పికప్ వాహనం ఆదివారం రాత్రి రాజస్థాన్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని బుదౌన్‌కు బయల్దేరింది. భాగ్‌పత్ జిల్లాలోని రహదారిపై అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో 12మంది ప్రాణాలు కోల్పోయారు. తమ వాహనాన్ని వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు క్షతగాత్రులు వెల్లడించారు.



# 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణలో మళ్లీ వానల జోరు..హైదరాబాద్: తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ అలర్ట్ ప్రకటించగా, మరో 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.మేడ్చల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.


### యూపీ సీఎం యోగి
# నెల్లూరు పర్యటన..

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (రజతోత్సవ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, వై. సత్యకుమార్ సాదరంగా స్వాగతం పలికారు.అక్షర విద్యాలయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగిన యోగికి మంత్రులతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, కుమారుడు హర్షవర్ధన్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం యోగి అక్షర విద్యాలయం ప్రాంగణంలో ఉన్న సోమా సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతీయువకులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. వారికి అందుతున్న సాంకేతిక శిక్షణ, భవిష్యత్ అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ భారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను, అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి కల్పనకు చేస్తున్న కృషిని యోగి ఆదిత్యానాథ్ ప్రశంసించారు. ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన స్కేటింగ్ ప్రదర్శనను కూడా ఆయన ఆసక్తిగా తిలకించారమాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు స్ఫూర్తితో 2001లో ఏర్పాటైన స్వర్ణ భారత్ ట్రస్ట్, గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఆరోగ్య సేవలు అందిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ రజతోత్సవ వేడుకల్లో భాగంగా యోగి ఆదిత్యానాథ్ భోజనానంతరం ట్రస్ట్ ప్రాంగణానికి చేరుకుని, అక్కడ నిర్వహిస్తున్న ఇతర సేవా కార్యక్రమాలను పరిశీలిస్తారు. అనంతరం ప్రజా మందిరంలో జరిగే ప్రధాన సభలో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారు. ఆయన పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది.

# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి'..

హైదరాబాద్: శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు అవమానం జరిగిన నేడు.. తెలంగాణకు చీకటి రోజని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్‌ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో శాసనసభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు."ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగింది. బీఆర్ఎస్ (దీ=ా) సభ్యులను నిన్న కేసీఆర్ పిలిపించుకుని నేడు స్పీకర్ పైకి ఉసిగొల్పారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదు.. పథకం ప్రకారం జరిగిందే. సభాపతికి జరిగిన అవమానం.. సభ్య సమాజానికి జరిగిన అవమానం. స్పీకర్‌పై జుగుప్సాకరమైన భాష ఉపయోగించడమేంటి? దళితులను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్. దళితుడిని సీఎం చేస్తానని, వారికి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారు. బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక ఆలోచన. సభాపతికి జరిగిన అవమానం.. మా అందరికీ జరిగినట్లు భావిస్తున్నాం. దీన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలి. స్పీకర్‌కు జరిగిన అవమానం సభకు జరిగినట్లుగానే భావించాలి. బీఆర్ఎస్ నేతల అపవాదును భాజపా నేతలు ఎందుకు మోస్తున్నారు? ఈ అంశంపై చర్చకు భాజపా సభ్యులు సహకరించాలి. దీనిపై చర్చ తర్వాతే ఏ అంశంపైనైనా చర్చిద్దాం. స్వతంత్ర భారతంలో ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి భాష వాడిన తాతా మధును డిస్మిస్ చేయాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. అసభ్యకర భాష వాడిన తాతా మధుతో రాజీనామా చేయించాలి. ఇలాంటి వాటికి క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదు" అని రేవంత్ అన్నారు.

# ఇస్రో ప్రైవేటీకరణ జరగదు'..



మొదటి పేజీ తరువాయి

ఆందోళనలపై వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం పెరిగినా.. ఇస్రోకు ముప్పు లేదని తెలిపారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పోలో (దీవఅస్త్రుశ్రీబతీబ ఠాజూఖఎవ జుఇజూశీ) పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అంతరిక్ష రంగంలో ప్రైవేటు పరిశ్రమల పాత్ర కొత్తదేమీ కాదని నారాయణన్ పేర్కొన్నారు. విస్తృత బాధ్యతలు చేపట్టేలా ఇస్రో మరింత శక్తిమంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతం సుమారు 450 పరిశ్రమలు ఇస్రోతో కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ అవసరాలకు ఏటా దాదాపు 50 లాంచ్ వెహికిల్స్ అవసరమని.. ఆ స్థాయిలో ప్రయోగ సామర్థ్యాన్ని పెంచాలంటే ఇస్రోతో పాటు మరింత విస్తృత వ్యవస్థ అవసరమని వివరించారు.

# ఢిల్లీ ప్రమాదంపై దుమారం..

ఢిల్లీ :దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం మధ్యాహ్నం విషాదం చోటుచేసుకుంది. ఓ ఐదంతస్తుల హాస్టల్ భవనం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) కమిషనర్, ఐఏఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ మరోసారి తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. అక్కడ విద్యార్థుల హాస్టల్‌గా వినియోగిస్తున్న ఐదంతస్తుల భవనం బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతుండగా, అది ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భవన పునాదులు బలహీనపడటమే ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణమని పోలీసులు భావిస్తున్నారుఈ ఘటనతో నగరంలోని అక్రమ నిర్మాణాల అంశం మరోసారి చర్చనీయాంశమైంది. బహుళ అంతస్తుల భవనాల్లో భద్రతా ప్రమాణాలు పర్యవేక్షణలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఎంసీడీ కమిషనర్‌గా ఉన్న సంజీవ్ ఖిర్వార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.1994 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022లో ఆయన, ఆయన భార్య



రింకూ దుగ్గా (మాజీ ఐఏఎస్) ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంను తమ పెంపుడు కుక్క వాకింగ్ కోసం వినియోగించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. వారి కోసం అథ్లెట్లను స్టేడియం నుంచి నిర్దేశిత సమయం కంటే ముందుగానే పంపించివేయడం వివాదాస్పదమైంది. ఆ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారిద్దరినీ వేర్వేరు సుదూర ప్రాంతాలకు బదిలీ చేసింది. ఖిర్వార్‌ను లడక్‌కు బదిలీ చేయగా, రింకూ దుగ్గా అనంతరం తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే, ఈ ఏడాది జనవరిలో ఖిర్వార్ తిరిగి ఢిల్లీకి చేరుకుని ఎంసీడీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. తాజాగా చోటుచేసుకున్న ఈ భవనం కూలిన ఘటనతో ఆయన పేరు మరోసారి వార్తల్లో నిలిచింది.

# ఉప్పాడ రక్షణ గోడ నిర్మాణానికి డీపీఆర్, డిజైన్ పనులు ప్రారంభం



అమరావతి: పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ తీర ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి డిజైన్, డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభమయ్యాయని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. ఐఐటీ–మద్రాస్ నుంచి వచ్చిన ఐదుగురు నిపుణుల బృందం వారం రోజులుగా సముద్ర గర్భం, తీరప్రాంతం వెంబడి సర్వే నిర్వహిస్తోందని చెప్పారు. రక్షణగోడ నిర్మాణానికి అనువైన ఎలైన్‌మెంట్ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. భవిష్యత్తులో సముద్ర కోత ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేలా డిజైన్ రూపొందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు పవన్‌కల్యాణ్ మాటల్లో. 'జాతీయ విపత్తు నిర్వహణ నిధి నుంచి కేటాయించిన రూ.323 కోట్లతో రక్షణగోడ నిర్మాణం చేపడతున్నాం. తీరప్రాంత ఇంజినీరింగ్, సముద్ర పరిశోధనల్లో విశేష అనుభవమున్న ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం ప్రస్తుతం క్షేత్రస్థాయి సర్వేలు చేపడుతోంది. అధునాతన డ్రోన్లతో పాటు బీచ్ ప్రొఫైలింగ్, తీర ప్రాంతాల మ్యాపింగ్ కోసం ట్రింబుల్ ఆర్ 980 జీఎన్ఎస్ఎస్ ఆర్‌టీకే సాంకేతికత వాడుతోం తీరప్రాంత భౌగోళిక పరిస్థితులు, సముద్ర అలల ప్రభావం, తీరం కోత తీవ్రత, భూభాగ మార్పులు వంటి వాటిపై సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. బాతిమెట్రిక్ సర్వే ద్వారా సముద్రపు లోతు సీ బెడ్ స్థాయిలు, వాటి మార్పులు గుర్తిస్తోంది బీచ్ ఆకృతి, వాలు ఎత్తుపై అధ్యయనం కొనసాగుతోంది. ఇప్పటికే షోర్‌లైన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. తీరప్రాంత కోత అంచనా వేయడంలో ఈ అధ్యయనం కీలక నాలుగు దశాబ్దాలుగా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు సముద్ర కోత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వందల ఎకరాలు, పలు గ్రామాలు సముద్ర గర్భంలో కలిసిపోయాయి. ఎంతో మంది నిర్వాసితులయ్యారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. ఎన్‌డీఎంఏ ప్రతిపాదన మేరకు సీ ప్రొటెక్షన్ వాల్, గ్రోయిన్ ఫీల్డ్, హోప్ ఐలాండ్ పరిసరాల్లో ప్రకృతి ఆధారిత తీర రక్షణ చర్యలు చేపట్టేందుకు ఆమోదం లభించింది. అందులో భాగంగానే డీపీఆర్ రూపకల్పన పనులు మొదలయ్యాయి. పిఠాపురంలో పర్యటించినప్పుడు వీటన్నింటిపై నిపుణులతో చర్చిస్తా. నిర్ణీత గడువులోగా నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా డిజైన్, డీపీఆర్ రూపకల్పన, పర్యావరణ, ఇతర అనుమతుల ప్రక్రియ పూర్తి చేసి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

కుప్పం,: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కుప్పం తెదేపా శ్రేణులు సన్నద్ధం కావాలని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నేతలతో ఆదివారం ఆయన ఉండవల్లి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా సాగాలన్నారు. పంచాయతీ, మండల, జడ్పీ, మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అన్నింటిలో గెలుపు కోసం కష్టపడాలని సూచించారు. ఎన్నికల ఫలితాల్లో తేడా వస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పినట్లు నేతలు పేర్కొన్నారు. పదవులు తీసుకుని కష్టపడకుండా కారణాలు చెబితే కుదరదన్నారు. లాలూచీ రాజకీయాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. కుప్పంలో స్థానిక ఎన్నికలకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఉంటే.. ఎలా ఉంటుందనే విషయమై చంద్రబాబు నాయకులను ఆరా తీసినట్లు సమాచారం. కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని సూచించారు. త్వరలోనే కుప్పంలో రెండు రోజులు పర్యటిస్తానని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఫేక్ ప్రచారంపై చంద్రబాబు సీరియస్..

మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల 'లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'లో ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారుఈ సందర్భంగా సాగునీటి రంగంపై చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీతో యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు, ఇప్పుడు జల సంరక్షణతో 'వాటర్ మ్యాన్'గా మారారని కొనియాడారు. పట్టిసీమ, హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం బాటలు వేస్తున్నారని ఎకనామిక్ టైమ్స్ కథనాన్ని ఆయన ఉటంకించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యాన్ని కూడా ఆ పత్రిక ప్రశంసించిందని తెలిపారు. ఈ ప్రశంసల నేపథ్యంలో పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి చంద్రబాబుకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి అభినందనలు తెలిపారు కార్యకర్తలే పార్టీకి బలం.. కూటమి ఐక్యత ముఖపొలిటికల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూ పాలనలో ముందుకు సాగుతున్నామని చంద్రబాబు తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు పూర్తి గౌరవం ఇస్తామని, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవికి పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని అన్నారు. క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేసే వారికే పార్టీలో, చట్టసభల్లో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "పార్టీ బలోపేతం ఎంత ముఖ్యమో, కూటమి ఐక్యత కూడా అంతే ముఖ్యం. ఫ్లెక్సీలు, ఫోటోల కోసం వివాదాలకు తావివ్వకుండా కలిసికట్టుగా పనిచేయాలి. 2024 కంటే 2029లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి," అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారుగత పాలనపై విమర్శలు.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండిగత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పై పెట్టి, వ్యవస్థలను విధ్వంసం చేసిందని చంద్రబాబు విమర్శించారు. పాలకుడు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత పాలనే ఒక కేస్ స్టడీ అని వ్యాఖ్యానించారు. "వైసీపీ ఒక గొడ్డలి పార్టీ. ఉగ్రవాదుల తరహాలో హిట్–రన్–హైడ్ అనే విధానంతో రాజకీయాలు చేస్తోంది. వారి ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ప్రతి ఆరోపణను వాస్తవాలతో (ఫ్యాక్ట్) గట్టిగా తిప్పికొట్టాలి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి," అని నేతలకు దిశానిర్దేశం చేశారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ విషయంలో వైసీపీ వక్రీకరణలకు పాల్పడుతోందని, వాటిని ఎండగట్టాలని సూచించారుఅభివృద్ధి, సంక్షేమంలో దూకుడ కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు వివరించారు. నెలకు రూ.73 వేల కోట్లతో 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు వంటి పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టామని, మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, రాయలసీమలో పరిశ్రమలు, అమరావతిలో క్వాంటం టెక్నాలజీ హబ్ ఏర్పాటుతో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని వివరించారు. రాజముద్ర, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూములకు భద్రత కల్పిస్తూ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# మహిళలను అవమానిస్తే కఠిన చర్యలు'..

మొదటి పేజీ తరువాయి

హెచ్చరించారుఇక రాష్ట్రంలో శాంతి భద్ర తల నిర్వహణపై వచ్చిన విమర్శలకు సీఎం దీటుగా బదులిచ్చారు. పోలీస్ వ్యవస్థ కేవలం అరెస్టులు చేయడానికే కాదని, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని తెలిపారు. పోలీసులు చట్టాన్ని పాటించే వారికి మిత్రులుగా, చట్టాన్ని ఉల్లంఘించే వారికి శత్రువులుగా ఉంటారని పేర్కొన్నారు. రాజకీయనాయకులు కానీ, అధికారులు కానీ పోలీసుల విధుల్లో జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం విమర్శలపై దృష్టి పెట్టబోదని.. అభివృద్ధికి పెద్దపీటవేయడమే తమ లక్ష్యమని అన్నారుఅవినీతిని ఎంతమాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారులు అవినీతికి పాల్పడితే వారి కుటుంబాలు కూడా సమాజంలో తలదించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లాకప్ నేరాలు సాధారణమైనవి కావని.. ఇలాంటి ఘటనలపై మేజిస్ట్రేట్ ద్వారా పారదర్శక విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు.

# మహిళా నేతలపై పోలీసుల తీరుపై సబిత ఆగ్రహం.

మొదటి పేజీ తరువాయి

చెరిగారు. కాంగ్రెస్ 1,000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి తరలివచ్చిన తమను పోలీసులు అమానుషంగా అడ్డుకున్నారని, మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళుతూ, చీరలు లాగుతూ విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆరోపించారు."సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని పోలీసులు లాగుతుంటే, కేటీఆర్ సమయానికి వచ్చి అడ్డుకోకపోయి ఉంటే మమ్మల్ని అక్కడే పడేసి తొక్కేసేవారు.. కేటీఆర్ రావడంతోనే మేము ప్రాణాలతో బయటపడ్డాం" అని సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే గొంతు నొక్కడం, బట్టలు లాగడం, దాడికి దిగడం ఏ రకమైన ప్రజాపాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు.మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం... నేడు ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేకుండా చేస్తోందని దుయ్యబట్టారు. హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ఐదు వార్షిక నివేదికలను కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నివేదికలను ముఖ్యమంత్రి సభ ముందుకు తీసుకురానున్నారు.కంపెనీల చట్టంలోని సెక్షన్ 395 ప్రకారం ఈ నివేదికలను అసెంబ్లీలో సమర్పించనున్నారు.

### ఎమ్మెల్యేలకు హైకోర్టు రక్షణ..
# పోలీసులు అడ్డుకోకూడదు!

మొదటి పేజీ తరువాయి

తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందిఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసిందిఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### మా ఆడబిడ్డలకు క్షమాపణ
# చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ వద్ద పోలీసులు వ్యవహరించిన తీరును రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.ఇది శాసన సభా.. లేక కౌరవ సభా?: హరీశ్‌రావు"సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. ఆమెపై దాడికి బాధ్యుడు సీఎం రేవంత్‌రెడ్డే కోవా లక్ష్మి లేకుంటే సునీతా లక్ష్మారెడ్డి ఇనుప కంచెలపై పడేవారు. శాసనసభ దుశ్శాసన పర్వంలా మారింది. డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ మాత్రమే రేవంత్‌కు తెలుసు. మహిళలపై దాడిని కప్పిపుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. మమ్మల్ని ఆపాలని స్పీకర్ చెప్పారంటూ పోలీసులు చెబుతున్నారు' స్పీకర్‌పై అవిశ్వాసం.. ఆలోచిస్తాం"మేం నిలదీస్తామని తెలిసే.. మమ్మల్ని అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారు. మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం. హోంమంత్రిగానూ ఉన్న రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే. ఈ అంశాన్ని ఇక్కడితో వదిలిపెట్టం.. జాతీయ మహిళా కమిషన్ దగ్గరకూ వెళ్తాం. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి.. అసెంబ్లీని నెలరోజులు నిర్వహించాలి. సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వను అనడమేంటి? స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టే అంశంపై ఆలోచిస్తాం" అని కేటీఆర్ అన్నారు.

# నిరాశ్రయులు, సంచారజాతులకు దుస్తుల పంపిణీ





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 6:**
నగరంలోని రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ఆదరణకు నోచుకోని వారికి అండగా నిలిచేందుకు ప్రతి ఆదివారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దుస్తులు అందుకున్న వారు సంతోషం వ్యక్తం చేస్తూ స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ. పావని పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డి హౌస్ అరెస్ట్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్07**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డిని తార్నాక లోని ఆమె నివాసం లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమానికి అనుమతి కోరినా పోలీసులు అనుమతి నిరాకరించారని కార్తికరెడ్డి తెలిపారు. బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో చాలా వరకు అమలు కాలేదని ఆరోపించారు.ప్రభుత్వం 1,000 రోజుల పాలన పేరుతో కోట్లాది రూపాయలు ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. మరోవైపు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు చెల్లించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని



మండిపడ్డారు.రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ఆమె ప్రశ్నించారు.
విద్యార్థుల సమస్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, హామీలను అమలు చేయలేకపోతే విద్యాశాఖ బాధ్యత వహిస్తున్న వారు పదవికి రాజీనామా చేయాలని కార్తికరెడ్డి డిమాండ్ చేశారు.

# ఆత్మకూరు(ఎం)ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కూరెళ్ల మత్స్యగిరి



**ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కూరెళ్ళ మత్స్యగిరికి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వీ మండల నాయకులు కూరెళ్ల మణికుమార్.

# నూనెముంతల బుచ్చిరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,



**ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**
యాదాద్రిభువనగిరిజిల్లాఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూనెముంతల బుచ్చిరాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్.వీరివెంటా మండల నాయకులు,సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ అసెంబ్లీ ముట్టడి.. భరత్ గౌడ్ నాయకత్వంలో నిరసన.. భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులు..




**నాయకులు, కార్యకర్తల అరెస్ట్.. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు..**



**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ భరత్ గౌడ్ నాయకత్వంలో బీజేపీ శ్రేణులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ నిరసనలో జిల్లా నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసెంబ్లీ ముట్టడికిప్రయత్నించినబీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బీజేపీ శ్రేణులు నిరసన కొనసాగించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, విద్యార్థులఫీజుబకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకట్, నందు, హరి, గడ్డం నవీన్, శారద, తార్నాక డివిజన్ బీజేపీ అధ్యక్షులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరేంద్రకు మానవ హక్కుల కమిటీ బాధ్యతలు

**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 7 :**
దిల్‌సుఖ్‌నగర్‌లో ఈరోజు జరిగిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా (IHRCI) కార్యక్రమంలో యూత్ వింగ్‌కు చెందిన సుమారు 35 మంది సభ్యులకు ఐడీ కార్డులు, సర్టిఫికెట్లను నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రజినీష్, నేషనల్ అడ్వైజర్ లక్ష్మీ సౌజన్య, లీగల్ అడ్వైజర్ భానుమూర్తి, నేషనల్ సేవాదళ్ వైస్ చైర్మన్ దివ్య గౌడ్, తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఉత్తమ్ కుమార్తో పాటు యూత్ టీం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యూత్ జుజ సభ్యుడిగా గాలం వీరేంద్ర బాబుకు సర్టిఫికెట్, ఐడీ కార్డు అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తానని వీరేంద్ర తెలిపారు.



కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ IHRCI తరఫున శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# ఆత్మీయుల మధ్య అత్యంత ఘనంగా డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు

**ట్రై నెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**
సామాజిక కార్యకర్త, రా చెరువు పరిరక్షణ సమితి, అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మ శాలి సంఘము ముఖ్య సలహా దారులు డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు పద్మ శాలి సంఘము పెద్దలు బోడుప్పల్ సీనియర్ నాయకులు యాదవ సంఘము అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ తోట కూర రవీందర్ యాదవ్ అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్, మల్లయ్య నగర్,గాయత్రి, సప్తగిరి కాలనీల మిత్రుల సమక్షంలో కేక్ కట్టింగ్, సన్మాన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా డా లక్ష్మి వీరమల్లు మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలు,సహాయ సహకారాలు ఉన్నంత వరకు నేను మీ వెంట ఉండి వీలైనంత లో సామాజిక కార్యక్రమంలో ముందుకు వెళదాం అని ముఖ్యంగా బోడుప్పల్ లోని సుమారుగా అందరు నాయకులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది అనేక కాలనీల మిత్రులు, వివిధ సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రా చెరువు ప్రాంతం మిత్రులు, మీడియా ప్రతినిధులు అందించిన సహాయ సహకారాలు నేను సామాజిక కోణం వైపు ప్రయాణం చేసే అవకాశం అందించిందిచిన మీ అభిమానం నన్ను ఈ విధంగా ముందుకు తీసుకొని వెళు ‿ందని చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వాంచిన



మిత్రులకు,ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా, స్వయంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా తోట కూర రవీందర్ స్పందిస్తూ డా లక్ష్మీవీర మల్లు నాకు పరిచయం అయి పది సంవత్సరాలు అయింది అప్పటి నుండి ఇప్పటి వరకు తాను సామాజిక పరంగా చేసే కార్యక్రమాలు నేను ఎంతగానో మంత్రాముగ్ధులను చేసాయి. రా చెరువు అభివృద్ధి విషయంలో తాను ఒక ముఖ్య పాత్ర పోషించి నాయకుల, ప్రజా సంఘాల,స్వచ్ఛంద సంస్థల,అధికారుల మన్ననలు పొందారు. రా చెరువు విషయంలో బోడుప్పల్ ప్రజల్లో తాను ఒక ముద్ర వేసుకున్నారు. అది జీవితంలో ఒక మైలు రాయిగా మిగిలింది. ఇప్పుడు అయన



పేరు రా చెరువు వీరమల్లు అనే విధంగా తాను అందరిని కలుపుకొని ప్రయాణం సాగించారు. ఇలాంటి వారికి దేవుడు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇంకా సమాజానకి ఎన్నో విధాలా ఉపయోగ పడే విదంగా ఆశీస్సులు ఇవ్వాలని చెప్పారు. పద్మ శాలి సంఘము పెద్దలు మాట్లాడుతూ సంఘానికి వారు అందించే సూచనలు మాకు ఎంతో ధైర్యంగా ముందుకు వెళ్లే విదంగా ఉంటాయి అని అభిప్రాయం వ్యక్తం చేసారు. కాలనీల సభ్యులు కూడా ప్రతీ విషయంలో మాకు సూచనలు అందిస్తు మమ్మల్ని భుజం తడుతూ కాలనీల అభివృద్ధి విషయంలో యువత ముందుకు సాగాలి అని అనునిత్యం మాకు చెబుతున్న తీరు మాకు ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందని వారు ఆయురారోగ్యాలతో ఉంటూ సామాజిక కోణంలో ముందుకు సాగాలి అని అభిప్రాయం వ్యక్తం చేసారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్.

**హైదరాబాద్ ట్రైన్ నైట్ న్యూస్సికింద్రాబాద్, సెప్టెంబర్ 7:**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండో దశ కార్యక్రమాన్ని మెట్టుగూడలో నిర్వహించారు. మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హులైన వారికి ఫారం-6 అందజేశారు. కొత్త ఓటర్లు ఫారం-6ను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు.
ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా



నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్యంలో ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేని యువత, కొత్త ఓటర్లు ఫారం-6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మొహద్ సాజిద్, కాటినీడి నాగరాజు, అబ్దుల్ మన్నాన్, మహి, పృథ్వీరాజ్, మహిళా నాయకురాళ్లు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**-ఆటో ఛార్జీల పెంపునకు ప్రభుత్వం సానుకూలం కమిటీ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపు అమలు**
**-లాస్ట్ మైల్ కనెక్టివిటీ లో భాగంగా ఆర్టీసీ ఈవీ ఆటో లు నడిపే ప్రసక్తే లేదు ఇది దుష్ప్రచారం మాత్రమే**
**-ఓలా, ఉబెర్ తరహా లో ప్రభుత్వమే యాప్ ప్రవేశపెట్టడానికి ఐటీ శాఖ తో సంప్రదింపులు జరిపాం**
**-హైదరాబాద్‌లో 18,700 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం**
**-ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి శాసన సభ లో బిల్లు ప్రవేశపెడతాం - ఆటో కార్మిక సంఘాల సమావేశంలో మంత్రులు పొన్నం**



**హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7:**
రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కీలక సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాలు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా.. ఆయా అంశాలపై మంత్రులు, ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. గత ఆగస్టు 23న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కూడా సమీక్షించారు.
సమావేశంలో కీలక నిర్ణయాలు, అంశాలు
ఈవీ ఆటోలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు
టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి లాస్ట్ మైల్ కనెక్టివిటీ పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదన్నారు.

**ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు**
ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
ఆటో ఛార్జీల పెంపునకు సానుకూల నిర్ణయం
2012 తర్వాత ఆటో ఛార్జీలను పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని చెప్పారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశాన్ని కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి తెలిపారు.
ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వ ప్రత్యేక యాప్ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ రూపొందించే అంశంపై ఇప్పటికే ఐటీ శాఖ మంత్రికి లేఖ రాశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు.
పెండింగ్, తిరస్కరించిన పర్మిట్లకు పరిష్కారం
జీఓ ఎంఎస్ నం.263 కింద తిరస్కరించబడిన కేసులు, గడువు ముగిసిన పర్మిట్లకు సంబంధించిన ఆటో రిక్షా పర్మిట్ కోటాను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అగ్రిగేటర్ పాలసీపై అధ్యయనానికి కమిటీ**
అగ్రిగేటర్ల ద్వారా వైట్ ప్లేట్ వాహనాల వినియోగంపై ఆటో సంఘాలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన అగ్రిగేటర్ పాలసీలో ద్విచక్ర వాహనాలను ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనివల్ల నిరుద్యోగ సమస్యను కొంతవరకు తగ్గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అగ్రిగేటర్ పాలసీపై రవాణా శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.
ఇతర జిల్లాల ఆటోలపై నిబంధనల అమలు
ఇతర జిల్లాలకు చెందిన ఆటోలు హైదరాబాద్ నగరంలో తిరగకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆటో సంఘాలు కోరాయి. దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ హామీ ఇచ్చింది. నిబంధనల అమలులో నగర ఆటో కార్మిక సంఘాలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సూచించారు.
సారథి పోర్టల్‌లో ఆటో లైసెన్స్ సమస్యకు పరిష్కారం
సారథి పోర్టల్‌లో ఆటో రిక్షా డ్రైవింగ్ లైసెన్స్ కేటగిరీకి సంబంధించి స్పష్టత లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం ఎల్ఎంవీ (లైట్ మోటార్ వెహికల్) లైసెన్స్ ఉన్న వారికి ఆటో నడిపే విషయంలో ఉన్న నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు.
హైదరాబాద్‌లో 18,766 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం ఆర్థిక సహాయం
హైదరాబాద్ నగరంలో డీజిల్, పెట్రోల్ ఆటోల స్థానంలో పర్యావరణహిత వాహనాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆటోలను రెట్రోఫిట్మెంట్ చేసుకునేందుకు హైదరాబాద్ నగరంలోని సుమారు 18,700 ఆటోలకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.
ఈ కార్యక్రమం కోసం వివిధ శాఖల సమన్వయంతో సుమారు రూ.200 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.
ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బీమా పాలసీ పై
ఆటో డ్రైవర్ల ప్రమాద, సహజ మరణ బీమా అంశంపై కార్మిక శాఖతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్లతో పాటు ఇతర వర్గాలకు కూడా భరోసా కల్పించేలా ప్రత్యేక బీమా పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించేలా ఇందిరమ్మ పాలసీ తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.
ఆటో డ్రైవర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో ఆటో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.
ఈ సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, అడిషనల్ కమిషనర్ రమేష్, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, వెంకట రమణ, కార్మిక శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, వివిధ ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళపై సీఐ దురుసు ప్రవర్తన! (వీడియో)

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఏపీ / బాపట్ల జిల్లా:బాపట్ల జిల్లా చీరాలలో పోలీసుల పనితీరు మరియు వారి అధికార దుర్వినియోగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఒక వృద్ధ మహిళ పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తించడం స్థానికంగా సంచలనం సృష్టించింది.

సీఐ దురుసు ప్రవర్తన మరియు దాడి యత్నం:

చీరాల రెండవ పట్టణ సీఐ బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ, ఒక వృద్ధ మహిళతో అమర్యాదకరంగా ప్రవర్తించడమే కాకుండా ఆమెపై దాడి చేసేందుకు కూడా యత్నించారు. వృద్ధురాలనే కనికరం లేకుండా పోలీసు అధికారి ఈ విధంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సీసీటీవీ కెమెరాలలో వెలుగు చూసిన నిజాలు:

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. పోలీసుల తీరును ఎండగట్టే ఈ వీడియో ఆధారాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో మరియు స్థానికంగా వైరల్ కావడంతో, పోలీసుల దాష్టీకంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం:




సమాజంలో ప్రజా సమస్యలు, ప్రకృతి వనరుల దోపిడీ, అక్రమ ఇసుక తవ్వకాలు అలాగే రవాణా లాంటి అంశాలను ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, ఆర్టీఐ కార్యకర్తలు మరియు స్థానికులపై పోలీసుల ఒత్తిడి పెరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి అక్రమాలను ప్రశ్నించేవారిని భయభ్రాంతులకు గురిచేసేందుకే పోలీసులు ఈ రకమైన చర్యలకు పాల్పడుతున్నారని బాధితులు, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. సంబంధితతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులైన సీఐపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారతదేశ ప్రాచీన చారిత్రక వైభవం – రాతియుగపు రహస్యాలు

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

భారతదేశ సుదీర్ఘమైన మరియు సుసంపన్నమైన ప్రాచీన చరిత్రలో, మానవ జాతి ఆవిర్భావానికి అలాగే మనుగడకు అత్యంత కీలకమైన ప్రాతిపదికగా నిలిచిన తొలి ఘట్టమే రాతియుగం. నాటి కాలంలో ఆదిమానవులు నాగరికత లేని దశలో ప్రకృతితో మమేకమై జీవిస్తూ, తమ జీవన రక్షణ కోసం మరియు ఆహార వేట కోసం రాళ్లతో స్వయంగా తయారు చేసుకున్న మొరటు పనిముట్లను ప్రధాన ఆయుధాలుగా ఉపయోగించారు. అడవుల్లో సంచరిస్తూ, గుహల్లో తలదాచుకుంటూ వారు సాగించిన ఆ ప్రయాణమే నేటి ఆధునిక మానవ నాగరికతకు బలమైన పునాది వేసింది.దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ రాతియుగానికి సంబంధించిన అనేక చారిత్రక ఆనవాళ్లు, పూర్వకాలపు శిలాజాలు మరియు పురాతన స్థావరాలు చరిత్ర పరిశోధకులకు లభించాయి. నాటి కాలపు మానవుల జీవనశైలి, వారు ఉపయోగించిన రకరకాల రాతి ఆయుధాలు, నివాస ఏర్పాటు పద్ధతులు మన దేశ పూర్వ చరిత్ర యొక్క గొప్పతనాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి.




భారతదేశ చరిత్ర.. రాతియుగం | general

పూర్వకాలపు మానవ పరిణామ క్రమానికి సంబంధించిన ఈ అరుదైన మరియు విస్మయకరమైన చారిత్రక విశేషాలను, నాటి రాతియుగపు రహస్యాలను నేటి తరానికి మరియు పాఠకులకు మరింత స్పష్టంగా అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక చారిత్రక కథనం రూపొందించడం జరిగింది. చరిత్రకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు రాబోయే రోజుల్లో మరిన్ని తవ్వకాలు, పరిశోధనల ద్వారా వెలుగులోకి రానున్నాయి.

## నాన్ ఇంటర్‌లాకింగ్ పనులతో పదికి పైగా రైళ్ల రద్దు.. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు




త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

రైల్వే మార్గాల్లో ఆధునీకరణ మరియు భద్రతా పనుల నేపథ్యంలో ప్రయాణికులకు భారీ నిరాశ ఎదురవుతోంది. సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగుదల, ట్రాక్ అభివృద్ధి పనుల నిమిత్తం చేపట్టిన నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు కీలక రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో పదికి పైగా ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు, వేళల్లో మార్పులు చేసినట్లు వెల్లడించారు.?ముఖ్యమైన రైల్వే స్టేషన్లు మరియు జంక్షన్ల పరిధిలో జరుగుతున్న ఈ నిర్మాణ పనుల వల్ల రైలు రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఎవరైనా రాకపోకల కోసం బయలుదేరే ముందు రైలు రద్దు లేదా వేళల్లో మార్పులకు సంబంధించి పూర్తి వివరాలను అధికారిక రైల్వే వెబ్‌సైట్లు లేదా హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా సరిచూసుకోవాలని సూచించారు.

నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో (అకస్మాత్తుగా) రైళ్లు రద్దు కావడం వల్ల ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేసినప్పటికీ, పండుగలు మరియు రద్దీ సమయాల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అర్ధరాత్రి ఇస్రో రాకెట్ లాంచ్ వెనుక రహస్యమేంటి? ఈఓఎస్-ఐదు ప్రయోగం తెల్లవారుజామునే ఎందుకు చేశారు?

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రయోగాల్లో భాగంగా ఈఓఎస్-ఐదు ఉపగ్రహాన్ని తెల్లవారుజామున ప్రయోగించడం వ్యూహాత్మక నిర్ణయమని తెలుస్తోంది. సాధారణంగా రాకెట్ ప్రయోగాలను పగటిపూట లేదా అనుకూల వాతావరణం ఉన్న సమయాల్లో నిర్వహించడం చూస్తుంటాం. అయితే ఈసారి అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారుజామునే ఈ ప్రయోగాన్ని చేపట్టడం వెనుక కొన్ని ఖగోళ, సాంకేతిక రహస్యాలు దాగి ఉన్నాయి.

అంతరిక్షంలోకి పంపే ఉపగ్రహాలను నిర్దిష్టమైన కక్ష్యలోకి ఖచ్చితంగా ప్రవేశపెట్టాలంటే భూభ్రమణ వేగం, సూర్యుడి గమనం, అలాగే రాకెట్ మోయగల భారాన్ని బట్టి సమయాన్ని అత్యంత కచ్చితత్వంతో లెక్కిస్తారు. ప్రత్యేకించి భూ సమస్థితి కక్ష్య లేదా నిర్దిష్ట సూర్య సమస్థితి కక్ష్యల లక్ష్యాలను సాధించడానికి ఈ ముందస్తు సమయం ఎంతో కీలకం.ఈ ప్రయోగం ద్వారా మన దేశం అంతరిక్ష




EOS-05: రెకెట్ తెల్లవారుజామునే ఎందుకు లాంచ్ చేశారు.?

రంగంలో మరో మైలురాయిని అధిగమించడమే కాకుండా, వ్యూహాత్మక ప్రయోగాల్లో తన సత్తాను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. భవిష్యత్తులో చేపట్టబోయే మరిన్ని అంతరిక్ష పరిశోధనలకు ఈ మిషన్ ఒక దిశానిర్దేశం చేయనుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## మన తాగు నీళ్లకూ కృష్ణా బోర్డు కత్తెర.. శ్రీశైలంలో విద్యుదుత్పత్తి ఆపాలని హుకుం




మన తాగు నీళ్లకూ కృష్ణా బోర్డు కత్తెర.. శ్రీశైలంలో విద్యుదుత్పత్తి ఆపాలని తెలంగా...

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

శ్రీశైలం జలాశయంలో విద్యుదుత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కఠిన ఆదేశాలు జారీ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో తాగునీటి అవసరాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న తరుణంలో, విద్యుత్ ఉత్పాదన కోసం జలాశయం నుంచి నీటిని దిగువకు వదలడాన్ని బోర్డు తీవ్రంగా తప్పుబట్టింది. రాబోయే రోజుల్లో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా నీటిని నిల్వ చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

ప్రస్తుతం ఎంతో కీలకమైన ఈ నీటిని కేవలం విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే వాడుకుంటూ పోతే భవిష్యత్తులో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో శ్రీశైలంలో కొనసాగుతున్న విద్యుదుత్పత్తిని వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బోర్డు తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులు, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ..రూ.200 కోట్లతో దివ్యక్షేత్ర అభివృద్ధి భక్తులకు మరింత మెరుగైన వసతులు– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

శతాబ్దాల చరిత్ర, విశిష్ట ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (ఉగ్ర నరసింహ స్వామి) దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఆలయ పునర్నిర్మాణ పనులకు శుభ ముహూర్తాన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, విద్యుత్ శాఖ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ఘనంగా భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు

రాష్ట్ర ప్రభుత్వం దివ్యక్షేత్రాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం దాదాపు రూ. 200 కోట్లను కేటాయించింది.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి **విక్రమార్క మాట్లాడుతూ...**

తెలంగాణలోని చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసి వాటి వైభవాన్ని పునరుద్ధరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయాల అభివృద్ధితో పాటు మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ. 200 కోట్లను కేటాయించడం ద్వారా ఈ క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు.

రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 1,000 కోట్లను కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. భక్తులు, యాత్రికులకు



సౌకర్యవంతమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేలా అభివృద్ధి పనులను చేపడుతున్నామని వెల్లడించారు.

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. స్థానిక ప్రజల అభ్యర్థన, భక్తుల ఆకాంక్షలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ దివ్యక్షేత్రాన్ని తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..**

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యతా





ప్రమాణాలకు అనుగుణంగా చేపడతామని తెలిపారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

భూమి పూజా కార్యక్రమం నిర్ణీత ముహూర్త సమయంలో వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను తెలంగాణ అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా.. –రాయికల్ మండల కేంద్రంలో నిరసన, ధర్నా నిర్వహించిన బి.ఆర్.యస్ శ్రేణులు

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బి.ఆర్.యస్ పార్టీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ లను అక్రమంగా అరెస్టు నిరసిస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణులు రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టడం జరిగింది. దాంతో పోలీసులు అక్కడకు చేరుకొని బి. ఆర్. యస్ నాయకులను అరెస్టు చేసారు.

ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల c పట్టణ కో- ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి,నాయకులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి



హరిష్ రావు, కన్నక మహేందర్,రాజేందర్ గౌడ్, రమాపతిరావు,మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోలరాజు,కుసుమల్ల రాజం, తిరుపతి రావు,ముంజాజ్, రాంప్రసాద్,తలారి రమేష్,సుతారి తిరుపతి, సాగర్,గంగారెడ్డి,గంగ మల్లయ్య, సత్యనారాయణ, భక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, రాజేందర్ రెడ్డి, నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్,




చిన్నారవి గౌడ్,నారాయణ, రాజేందర్ రెడ్డి,శ్రీను నాయక్, వినోద్, మహేష్, అస్లాం, బట్టు రంజిత్,కంది రంజిత్, రాజు, మంగిలాల్, రంజిత్, ముజాహిత్, గంగాధర్ మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మైతాపూ-ర్ రామాజీపేట్- రాయికల్ మధ్యలో గల బ్రిడ్జిలను తొందరగా పూర్తి చేయాలని కోరిన ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్

త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఆగస్టు 17 తారీఖున ప్రజావాణిలో భాగంగా రహదారులు బ్రిడ్జిలు అధ్వాన్నంగా తయారైనవని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించడం

ఇందుకు మన రహదారులు మరియు భవనాల శాఖ విడుదల చేసిన లేక సంఖ్య 2026 /27/64 ప్రకారము లేక లో సారాంశం పై విషయం పురస్కరించుకొని నిర్మాణంలో పేర్కొన్న విట న్నిటిని దృష్టిలో పెట్టుకొని తమరికి తెలియజేయునది ఏమనగా రాయికల్ మండల పరిధిలో మైతాపూర్ బ్రిడ్జి మరియు బతుకమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తయ్యాయని ప్రస్తుతము రెండు బ్రిడ్జిలకు సంబంధించిన అప్రోచ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని ఆదెపు రాజమౌళికి తెలిపారు ప్రస్తుతము సాధారణ వాహన రాకపోక లకు ఎటువంటి




అంతరాయము కలగకుండా తాత్కాలికంగా మట్టి మరియు కంకరలో ఎంబామ్ కెంట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సౌకర్యం కల్పించబడినదని ఇచ్చిన లేఖలో పొందుపరిచారు మైతాపూర్ బ్రిడ్జి విషయానికి వస్తే కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు పూర్తిచేసి ముగించుకున్నారని మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులు కోరుట్ల రైకల్ రోడ్డు కు సంబంధించిన హైబ్రిడ్ యానిటీమోడల్ రహదారుల పునరుద్ధరణ హం స్కీం పీరియాడికల్ రెన్యువల్ పనుల్లో భాగంగా చేపట్టబడనుంది సంబంధించిన కాంట్రాక్టర్ ప్రారంభమైన వెంటనే అప్రోచ్ పనులు కూడా ప్రారంభించబడును అలాగే రామాజీపేట బతుకమ్మ వాగు బ్రిడ్జి విషయంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినదని అయితే కాంట్రాక్టర్లు బిల్లు చెల్లింపులు ఆలస్యమైనందున అప్రోచ్ రోడ్డు పనులు నిలిచిపోయినవని సంబంధిత బిల్లులు చెల్లింపు జరిగిన వెంటనే మీలో పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయబడును అని లేఖలో పేర్కొన్నారు దయచేసి ప్రభుత్వము కల్పించుకొని కాంట్రాక్టర్లు బిల్లు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికపై బ్రిడ్జి పనులు చేపట్టి ప్రజల రాకపోకలకు వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు

## ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ అరెస్టుకు నిరసనగా ధర్నా



త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

హైదరాబాద్ లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపేందుకు యత్నించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను శాసనసభ గేటు వద్ద అడ్డుకోవడంతో అసెంబ్లీ ప్రాంగణం తీవ్ర ఉద్రిక్తతకు వేదికగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనకు నిరసనగా టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీ లో చేరుకున్నారు. అయితే వారిని లోపలికి అనుమతించకపోవడంతో పోలీసులు, టిఆర్ఎస్ నేతల మధ్య భారీ తోపులాట జరిగింది. పరిస్థితి చేయి దాటిపోవడంతో పోలీసులు కేటీఆర్, హరీష్ రావు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు మరికొందరు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను బలవంతంగా అరెస్టు చేసి తెలంగాణ భవన్ కు తరలించారు. ప్రజా ప్రతినిధులపై పోలీసులు అనుచిత చర్యలకు అమానుష ప్రవర్తనకు నిరసనగా టీఆర్ఎస్ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా వేముల ప్రశాంత్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడానికి నిరసిస్తూ వేల్పూర్ లో సోమవారం టిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకొని టిఆర్ఎస్ నాయకులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ



త్రినెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని వెల్గంద సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పూరి గుడిసెలో నివసించే లబ్ధిదారులకు మండలంలో 17 ఇళ్ళను మంజూరు చేసింది. అందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన భారీ యాదమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా సోమవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంపెల్లి శ్రీను మదిరాజ్, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు గుర్రేటి కిష్టాల్, ముదిగొండ రమేష్,సిర్సన గండ్ల శేఖర్,మల్లేశ్వరి రంగనాథం,నాయకులు తిరుపతి రెడ్డి, కొయ్యల వల్లయ్య,ఎండి రషీద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, అల్లాజి, మున్నూర్, ఆనంద్,దేవేద్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# Vకోటప్పకొండలో అందని మౌలిక వసతులు.. మెట్ల మార్గం కోసం భక్తుల ఎదురుచూపులు!





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లా: ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పల్నాడు జిల్లా పరిధిలోని ఈ దివ్యక్షేత్రంలో పాపనేశ్వర స్వామి, బాలకోటేశ్వర స్వామి వారి ప్రాంతాలకు వెళ్లేందుకు ఇప్పటికీ సరైన మెట్ల మార్గం, విద్యుత్ మరియు తాగునీటి సౌకర్యాలు నోచుకోకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొండపైకి నిత్యవసరాలు, బియ్యం మోసుకెళ్లడంలో తీవ్ర దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. నాగేంద్ర స్వామి పుట్టకాడి నుంచి, బ్రహ్మశిఖరం పైకి బియ్యం, ఇతర సామాగ్రిని మోయాల్సి వస్తే కేజీకి పది రూపాయల చొప్పున కూలీలకు చెల్లించాల్సివస్తోందనిభక్తులువాపోతున్నారు. నామమాత్రంగా కొన్ని పైప్‌లైన్‌లు వేసినా, ఎక్కడా పూర్తిస్థాయిలో నీటి వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక ఒక్క శివరాత్రి పర్వదినం నాడే పాత కోటేశ్వర స్వామి కాడికి సుమారు 50 క్వింటాళ్ల సరుకులు అవసరమవుతాయని, సరైన మార్గం లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు తెలుపుతున్నారు.

శ్రీశైలం తరహాలో ఈ గుట్టలపై కూడా మెట్ల మార్గాలను నిర్మించాలని ఎప్పటినుంచో డిమాండ్ వినిపిస్తోంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అనుమతులు రావడం, సుమారు 40 కోట్ల అంచనా వ్యయంతో మెట్ల మార్గం నిర్మాణం చేపట్టాలని కమిటీ సభ్యులు భావిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకులు గాని స్పందించి పాపనేశ్వర స్వామి కాడికి నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేసి, విద్యుత్ మరియు తాగునీటి సౌకర్యాలతో పాటు మెట్ల మార్గ నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని పల్నాడు ప్రజలు కోరుతున్నారు. లేనిచో ప్రజలు ప్రభుత్వాన్ని వేలెత్తి చూపిస్తున్నారని, రాబోయే మున్సిపాలిటీ, పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో వారికి ఓట్లు కూడా పడకుండా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ప్రజలు ఒక గట్టి నిర్ణయానికి వచ్చి హెచ్చరిస్తున్నారు.

# కొత్త పింఛన్ల దరఖాస్తులకు గడువులు ఖరారు – పూర్తి వివరాలు

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అమరావతి / ఆంధ్రప్రదేశ్:రాష్ట్రంలో కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియను అత్యంత వేగంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయడానికి ప్రభుత్వ రంగ యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు కొత్త పింఛన్ల దరఖాస్తులు, పరిశీలన మరియు మంజూరు ప్రక్రియకు సంబంధించి ఖచ్చితమైన షెడ్యూల్ మరియు గడువులను ప్రభుత్వం ఖరారు చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా అధికార యంత్రాంగం ఈ ప్రణాళికను అమలు చేయనుంది.

**దరఖాస్తులు మరియు పరిశీలన ప్రక్రియ షెడ్యూల్:**

సెప్టెంబర్ 07 నుండి 16 వరకు: దరఖాస్తుల స్వీకరణ, అంతర్జాల నమోదు అలాగే వేలిముద్రల ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది.

సెప్టెంబర్ 17 నుండి 21 వరకు: వచ్చిన దరఖాస్తులపై అర్హత పరిశీలన జరుగుతుంది.

సెప్టెంబర్ 22 నుండి 24 వరకు: భౌతిక మరియు శాఖాపరమైన ధృవీకరణ ప్రక్రియ ఉంటుంది.

సెప్టెంబర్ 25, 26 తేదీలలో: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వ తుది ఆమోదం కోసం పంపబడతాయి.



**అర్హులకు పింఛన్ల మంజూరు:**

నిర్ణయించిన గడువుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన అనంతరం, క్షేత్రస్థాయిలో పూర్తిగా అర్హత సాధించిన నిరుపేదలకు మరియు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేయబడతాయని అధికార వర్గాలు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడమైనది.

# డిమాండ్స్ నెరవేరే వరకు ఆందోళన ఆగదు: సచివాలయ ఉద్యోగుల తీవ్ర హెచ్చరిక (వీడియో)



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అమరావతి / విశాఖపట్నం:

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టారు. పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉత్తరాంధ్ర గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విశాఖపట్నంలో భారీ ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ద్వారకా బస్టాండ్ వద్ద వారు పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు.

**దీక్షలకు స్పందన లేకపోవడంతోనే రాస్తారోకో:**

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సచివాలయ ఉద్యోగులు గత కొంతకాలంగా శాంతియుతంగా దీక్షలు చేపడుతున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతోనే నిరసనను ఉధృతం చేయాల్సి వచ్చిందని ఉద్యోగులు తెలిపారు. రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని గట్టిగా వినిపించారు.

ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు:

సచివాలయ ఉద్యోగులకు తక్షణమే నేషనల్ ఇంక్రిమెంట్లు కల్పించాలని మరియు సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

వివాదాస్పదంగా మారిన జీవో 11ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని స్పష్టం చేశారు.

తమ న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారమయ్యే వరకు ఆందోళనను ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించేది లేదని ఉద్యోగులు తేల్చిచెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లకే పెద్దపీట!

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అమరావతి / ఏపీ:

రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలను ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు) కాకుండా, పూర్తిగా బ్యాలెట్ పత్రాల ద్వారానే నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

?ఈవీఎంల కొరత మరియు ప్రతిపక్షాల డిమాండ్లు:

ఎన్నికల నిర్వహణకు అవసరమైనన్ని ఈవీఎంలు పెద్ద సంఖ్యలో అందుబాటులో లేకపోవడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. మరోవైపు, గత కొంతకాలంగా ఈవీఎంల వాడకంపై వివిధ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేస్తూ వస్తున్నాయి. ఈవీఎంల స్థానంలో పారదర్శకత ఉండే బ్యాలెట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని అప్పట్లో ప్రతిపక్షాలు గట్టిగా డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ట్యాంపరింగ్ ఆరోపణలకు తావులేని బ్యాలెట్ పత్రాల వైపే ఎన్నికల సంఘం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి:




ప్రజాస్వామ్యయుతంగా, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం బ్యాలెట్ పత్రాల వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. దీనికి సంబంధించిన అధికారిక విధివిధానాలు మరియు మార్గదర్శకాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి..జగిత్యాలలో పెట్రోల్ బంక్ పేరిట సర్వే నెంబర్ 138 లో రూ.100 కోట్ల ఆస్తి ఆక్రమణ..

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని ప్రజావాణిలో వినతి..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో

**కలెక్టరేట్ మెరుపు ధర్నా..**

కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో విజ్ఞాపన పత్రం అందజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాల పై అసెంబ్లీ కి నల్ల డ్రెస్ వేసుకుని వెళ్లిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. కలెక్టరేట్ లో బీ ఆర్ ఎస్ నాయకులు మెరుపు సమ్మె చేశారు.

తక్షణమే ఎమ్మెల్యేలను విడుదల చేయాలని, అసెంబ్లీకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డికి రెడ్డికి వ్యతిరేకముగా నినాదాలు చేశారు.

మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన **కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..**

బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆలోచన మేరకు కేటీఆర్ దిశ నిర్దేశంతో

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వైఫల్యాల పై ఐదు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుతూ ప్రజావాణి లో వినతిపత్రం సమర్పించామన్నారు.

మహాలక్ష్మి స్కీమ్ 2500, వృద్ధులకు 4000, బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తామని, అమలు చేయలేదు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు.

రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న వివక్ష జగిత్యాలలో కూడా జరుగుతుంది.

తహసీల్ ఆఫీసు పెట్రోల్ బంక్ ఏర్పాటు కు

ఐ ఓ సి, బీ పి సి ఎస్, హెచ్ పి సి ఎల్ ఉండగా, కలెక్టర్ చేతి లో అధికారంలో ఉంది అని ఏకపక్షంగా టెండర్ పిలవకుండా ఐ ఓ సి కి సుమారు 100 కోట్ల ఆస్తి దారాదత్తం చేశారు.



ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా చారిత్రక భవనం కూల్చివేశారు.

మున్సిపల్, ఇతర దుకాణాల అద్దె నెలకు 25 వేలు ఉంటే కలెక్టర్ కేవలం రూ.12000 వేలకే అప్పజెప్పారు.

కలెక్టర్ ఏకపక్షంగా సుమారు మరో వంద కోట్ల విలువైన ఆస్తి ధార దత్తం చేశారు అని ఆరోపించారు.

పెట్రోల్ బంక్ పేరిట 20 గుంటలు మున్సిపల్ ఆస్తి తీసుకొని 4 గుంటల్లో బంక్ ఏర్పాటు చేయగ,16 గుంటల భూమి అన్యాక్రాంతం అయింది.

పెట్రోల్ బంక్ ఆక్రమణ పై చర్యలు తీసుకుంటామని చెప్పి 10 నెలలు గడుస్తున్న చర్యలు చేపట్టలేదు.

కొత్త బస్ స్టాండ్లో పెట్రోల్ బంక్ పేరిట రూ.100 కోట్ల విలువైన ఆస్తి ఆక్రమణకు గురి అయింది.

పాత బస్ స్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం పోలీసులు టెండర్లు పిలిచి మూడేళ్లు గడిచిన తర్వాత కలెక్టర్ మరోచోట పెట్రోల్ బంక్ ఏర్పాటు కు అనుమతి ఇవ్వడం ఏమిటి..

చల్గల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సైతం ప్రతిపాదించిన స్థలాన్ని పక్కన పెట్టీ మరో చోట ఏర్పాటు చేసి వివక్ష చూపుతున్నారు.

అభివృద్ధి కోసం పార్టీ మారిన చెప్పుకునే ఎమ్మెల్యేకు కోట్లాది విలువైన గుట్టల అక్రమ తవ్వకాలు కనపడడడం లేదా..అని నిలదీశారు.

తాటిపల్లి గుట్టలు తవ్వడానికేనా ఎమ్మెల్యే పార్టీ మారింది.

తిమ్మాపూర్ గ్రామంలోని ముప్పరపూ చేరువు కబ్జాకు గురి అయింది అని

ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించిన అధికారులు స్పందించడం లేదు..

కలెక్టర్ సొంత డిపార్ట్మెంట్ లో అక్రమాల పై విచారణ చేపట్టకపోతే ప్రభుత్వ ఆస్తులు కాపాడెవారెవరు అని నిలదీశారు

నల్ల డ్రెస్ తో అసెంబ్లీ కి వెళ్ళిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం ఏమిటి..శాసన సభకు డ్రెస్ కోడ్ ఏమైనా ఉందా...

ఎమ్మెల్యేలు నల్ల డ్రెస్ వేసుకున్నారని, అరెస్ట్ చేయడం దేశంలో ఎక్కడ లేదు..

రాష్టానికి పట్టిన రేవంత్ రెడ్డి శని తొలగాలాంటే శనిగ్రహానికి పూజలు చేయాలి..

నిన్నటి వరకు అసెంబ్లీ కి కేసీఆర్ రావాలి..అని వచ్చిన వాళ్లను నల్ల డ్రెస్ వేసుకున్నారని, బీఆర్ఎస్ ను అసెంబ్లీ లో ఎదుర్కొనే దమ్ములేక అరెస్టు చేశారు.

దేశంలో ఎక్కడ లేని చట్టం.. రేవంత్ రెడ్డి తన సొంత చట్టం అమలు చేస్తున్నారు.

రాహుల్ గాంధీ కూడా నల్ల టీ షర్ట్ వేసుకుని పార్లమెంట్ కూ వెల్లారని గుర్తు చేశారు.

జగిత్యాల లో ప్రభుత్వ. ఆస్తులు కాపాడాల్సిన కలెక్టర్ మరో రూ.100 కోట్ల ఆస్తి ధారదత్తం చేస్తున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు, అందరూ తోడ్పడాలి..

జగిత్యాల జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ..

శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్న హామీలు తక్షణమే అమలు చేయాలి.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలులో పూర్తిగా విఫలమైంది.

ప్రజలకు పాలన మరింత చేరువ చేయాలని కేసీఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేసి కలెక్టర్ భవనాలు నిర్మాణం చేపట్టారు.

జాబ్ గ్యారంటీ హామీ జాబ్ లెస్ క్యాలెండర్ గా మారింది.

జిల్లాల్లో గుట్టలు, సహజ వనరులు కనుమరుగు అవుతున్నాయి. ఎన్నిసార్లు కలెక్టర్ గారికి ప్రజావాణిలో మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు రైతుబంధు రైతు బీమా రుణమాఫీ అన్ని వట్టి మాటలే అయినాయని అన్నారు. పంట గిట్టుబాటు ధర కల్పించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను ఈ 420 సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.

తెలంగాణలో ఇందిరమ్మ పాలన జరగడం లేదని ప్రతి ఇంటి ఇంటికి మోసం జరుగుతుందని అన్నారు. ఈ మోసాలను ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు.

# ఏపీలో 54.73% లోటు వర్షపాతం - పట్టసీమ నీటి విడుదలపై రైతాంగం ప్రశ్నలు!

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అమరావతి / ఏపీ:రాష్ట్రంలో తీవ్రమైన కరువు ప్రభావంతో రైతులు ఖరీఫ్ ఆశలను పూర్తిగా వదులుకునే దుస్థితి ఏర్పడింది. జాతీయ స్థాయిలో 14 శాతం లోటు వర్షపాతం నమోదు కాగా.. ఏపీలో మాత్రం అత్యంత ఆందోళనకరంగా రికార్డు స్థాయిలో 54.73 శాతంగా లోటు వర్షపాతం నమోదైంది. దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లోనూ లేనివిధంగా ఏపీలోని దాదాపు 28 జిల్లాల్లో భారీ లోటు వర్షపాతం నమోదైంది. రిజర్వాయర్లు అడుగంటడంతో రైతులు కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 52.84 లక్షల ఎకరాలలో పంటలు వేయగా.. కేవలం నాలుగు జిల్లాల్లోనే 20 లక్షల ఎకరాలలో సాగైంది.

పట్టసీమ నీటి వాస్తవాలు – ఎవరిని మభ్యపెట్టడానికి రాష్ట్రంలో ఇంతటి కరువు పరిస్థితులు నెలకొని ఉంటే, మరోవైపు ప్రభుత్వం మాత్రం పట్టసీమ ద్వారా నీళ్లు తెచ్చామని, అన్ని ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నామని గొప్పలు చెబుతోంది. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు మరియు అధికార వర్గాలు ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ, గ్రౌండ్‌లో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఉమ్మడి గుంటూరు మరియు బాపట్ల జిల్లాలకు జీవనాడి లాంటి కొమ్మినేరు కాల్వ (ఇది వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన కాల్వ) పరిస్థితి ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ కాల్వ కింద ఇప్పటివరకు వరి నాట్లకు సరిపడా సాగునీరు విడుదల చేయలేదు. మరి పట్టసీమ ద్వారా నీళ్లు తెచ్చామంటున్న మాటలు ఎవరిని మభ్యపెట్టడానికో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని రైతులు నిలదీస్తున్నారు.

పేపర్ ప్రకటనలకే పరిమితమైన పాలన – ప్రజల నిరసన గళం:

కేవలం కాగితాలపై ప్రకటనలు గుప్పిస్తూ, ఆర్భాటపు వార్తలు ఇచ్చుకుంటూ పోతే రైతుల కష్టాలు తీరవు. కేవలం పేపర్ ప్రకటనలు చూసి ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు. క్షేత్రస్థాయిలో రైతుల మంచిచెడ్డలు, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనల మాయ నుంచి బయటకొచ్చి, సాగునీటి విడుదలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొవాల్సి వస్తుందని, రైతాంగం కోసం ప్రజలు స్వయంగా రోడ్డెక్కి కొట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని హెచ్చరిస్తున్నారు.

# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం.. ఆరుద్ర నక్షత్రం రోజున మల్లన్నకు ప్రత్యేక పూజలు

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీస్వామి అమ్మవార్ల స్వర్ణరథోత్సవంఅత్యంతవైభవంగా నిర్వహించబడింది. ప్రతి నెల క్రమం తప్పకుండా వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున ఈ స్వర్ణ రథోత్సవాన్ని దేవస్థాన అధికారులు శాస్త్రోక్తంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

ఈ పవిత్రమైన ఉత్సవంలో భాగంగా శ్రీ మల్లన్న స్వామివారికి మరియు అమ్మవారికి అర్చకులు ప్రత్యేక



పూజలు, అభిషేకాలు ఘనంగా జరిపించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, స్వర్ణరథాన్ని లాగి పునీతులయ్యారు. నాటి ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు ఉత్సవ విశేషాలు భక్తులకు కన్నుల పండువగా నిలిచాయి.

# అమరావతి వేదికగా నిరుద్యోగుల భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు మరియు మెగా నోటిఫికేషన్లపై రాష్ట్రవ్యాప్త చర్చ!

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఏపీ / అమరావతి:రాష్ట్ర రాజధాని ప్రాంతమైన అమరావతి కేంద్రంగా నిరుద్యోగ సమస్యలు, ఉపాధి కల్పన మరియు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. కాకినాడలో నిరుద్యోగులు చేపట్టిన భారీ నిరాసన ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ మరియు సామాజిక వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.

**కొండయ్యపాలెం బ్రిడ్జి వద్ద నిరసన వెల్లువ:**

కాకినాడలోని కొండయ్యపాలెం బ్రిడ్జి వద్ద జరిగిన ఈ భారీ ఆందోళనలో యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను గళమెత్తారు. మెగా పోలీస్ నోటిఫికేషన్‌తో పాటు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేనియెడల ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

**యువత భవిష్యత్తుపై ఆందోళన:**

నిరుద్యోగ యువత మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తమ ఉపాధి అవకాశాలు మాత్రం



మెరుగుపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలాన్ని బట్టి ఉపాధి కల్పనలో స్పష్టమైన విధివిధానాలు లేకపోవడం వల్ల వేలాది మంది యువతీ యువకులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా మెగా నోటిఫికేషన్ ప్రకటనపై స్పష్టత రాకపోవడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు.

**అమరావతి మరియు రాష్ట్రస్థానికంగా స్పందన:**

రాజధాని అమరావతి పరిసర ప్రాంతాల్లోనూ ఈ నిరసనల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఉపాధి క్యాలెండర్‌ను విడుదల చేయాలని వివిధ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం ,సెప్టెంబర్,08, 2026

www.trinetnews.com

# ధర్మపురి ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి దాదాపు రూ.200 కోట్ల తో అభివృద్ధి - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.117 కోట్లు మంజూరు చేసిందని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మరో రూ.80 కోట్లు కూడా మంజూరు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు రూ.200 కోట్లతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.

ధర్మపురిలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం సందర్భంగా ఈ రోజు ధర్మపురి కి చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రేపటి నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ధర్మపురికి రావడంలో సుమారు ఐదు గంటలు ఆలస్యమైందని, అయినప్పటికీ ప్రజలు, కార్యకర్తలు ఎంతో ప్రేమాభిమానాలతో తనకు స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. ఆలస్యంగా వచ్చినందుకు క్షమాపణలు చెబుతూ, ప్రజలు చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాధాన్యత, ధర్మపురి క్షేత్ర వైభవం అందరికీ తెలుసునని అన్నారు. గతంలో పలువురు నాయకులు ఆలయ అభివృద్ధిపై ఎన్నో హామీలు ఇచ్చినా అవి అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజల ప్రభుత్వం ధర్మపురి ఆలయ అభివృద్ధికి రూ.117 కోట్లు మంజూరు చేసిందని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరిన మేరకు మరో రూ.80 కోట్లు కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు.

దాదాపు రూ.200 కోట్లతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, క్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భక్తుల సౌకర్యాలు, ఆలయ వైభవం, మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

గత పదేళ్లలో ప్రజలు స్వేచ్ఛ లేకుండా భయంతో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఉప ముఖ్యమంత్రి విమర్శించారు. ఒక కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని, తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అనేక అవమానాలు ఎదుర్కొన్నానని గుర్తుచేశారు.

ప్రజల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన ప్రజల మార్చ్, పాదయాత్రలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనతో కలిసి పాల్గొన్నారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఒక్కో స్కూలుకు 200 కోట్ల నిధులతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేశామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు.

53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని తెలిపారు. ప్రతి రేషన్ కార్డు దారుడికి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు.

కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ భీమా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ పథకం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు.

రైతుల రుణమాఫీ కింద 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్ల మేర ప్రయోజనం కల్పించామని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని చెప్పారు. రూ.లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు రూ 500/- బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం ధర్మపురిలో మాత్రమే విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం రూ.6 కోట్లు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతోనే తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టానని అన్నారు.

స్వామివారి ఆశీస్సులతో ధర్మపురి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ చారిత్రక కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికారు.

గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మపురిలో యాగాలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి రూ.500 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చినా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం గోదావరి పుష్కరాల సందర్భంగా రూ.117 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.

ధర్మపురి అభివృద్ధికి ప్రభుత్వ సహకారం మరింత అవసరమని మంత్రి కోరారు. అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, పాతిపాక రిజర్వాయర్, రొల్లవాగు ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని కొనియాడారు. అప్పటి ప్రభుత్వం ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావించారని తెలిపారు.

నేడు ఉప ముఖ్యమంత్రిగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేయడం ఈ క్షేత్ర చరిత్రలో గొప్ప ఘట్టమని అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి ధర్మపురి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం తెలంగాణలోని ప్రసిద్ధ నవనరసింహ క్షేత్రాల్లో ఒకటని, గోదావరి నది దక్షిణవాహినిగా ప్రవహించడంతో 'దక్షిణకాశీ', 'తీర్థరాజం', 'హరిహర క్షేత్రం'గా ప్రసిద్ధి చెందిందని తెలిపారు.వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఉగ్ర నరసింహస్వామి ఆలయాన్ని భక్తుల పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విస్తరించనున్నారని, మరో వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ స్తపతుల ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగ లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దినేష్ ఇతర సీనియర్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

అభివృద్ధి ప్రదాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లీపూర్ గ్రామ (ఎంబారి) మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాధపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఈ సందర్భంగా సంఘ సభ్యులు గ్రామ కాంగ్రెస్ కుటుంభ సభ్యుల సమక్షంలో ఎగ్గల్ చెరువు క్రింది బ్రిడ్జ్ డామేజ్ అయ్యినందున దాని మరమ్మత్తుకు నిధులు మంజూరు కోరగా సానుకూలంగా స్పందించిన గౌరవ మ్మెల్యే సంబంధిత అధికారులను బ్రిడ్జ్ రిపేర్ ఎస్టిమేషన్ వేయించి త్వరలో మంజూరు చేయిస్తానని తెలుపడం జరిగింది,కార్యక్రమంలో



సంఘ అధ్యక్షులు ఎంబారి రాజేందర్, ఉపాధ్యక్షులు ఎంబారి శ్రీకాంత్, కోశాధికారి ఎంబారి రాజన్న, కార్యదర్శి ఎంబారి గంగన్న,& సంఘ సభ్యులు జక్కుల గంగారెడ్డి, ఎంబారి రాజన్న,మరియు గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్,నాయకులు కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి యం.ఏ.




మోశీద్, మాజీ ఉపసర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, వేముల సతీష్, దొబ్బల వేణు, శ్రీరాముల గణపతి, మహమ్మద్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు

# స్క్రాప్‌కు అమ్మినా పన్ను బకాయి తప్పదు స్క్రాప్‌కు ముందు ఆర్టీఏకు సమాచారం ఇవ్వాలి మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

వాహనాలను స్క్రాప్ (తుక్కు) కింద విక్రయించే యజమానులు రవాణా శాఖ నిబంధనలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ సూచించారు. ముఖ్యంగా బస్సులు, లారీలు, ఇతర వాణిజ్య వాహనాలను స్క్రాప్‌కు విక్రయించే ముందు ఆర్టీఏ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

జిల్లాలో పన్ను బకాయిలున్న వాహనాల యజమానులకు ఆర్టీఏ అధికారులు నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో కొందరు యజమానులు తమ వాహనాలను ఇప్పటికే తుక్కుగా విక్రయించామని చెబుతున్నారని తెలిపారు. అయితే వాహనాన్ని స్క్రాప్‌కు అమ్మినంత మాత్రాన దానిపై ఉన్న పన్ను బకాయి రద్దు కాదని స్పష్టం చేశారు.

పన్నులు చెల్లించకుండా వాహనాన్ని స్క్రాప్‌కు విక్రయిస్తే, ఆ బకాయి యజమాని పేరుపై కొనసాగుతుందని చెప్పారు. బకాయిలు సకాలంలో చెల్లించకపోతే పెనాల్టీలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల వాహనాన్ని స్క్రాప్‌కు విక్రయించే ముందే పన్ను బకాయిలను నిబంధనల ప్రకారం చెల్లించి, ఆర్టీఏ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

పన్నులు చెల్లించని వాహన యజమానులు మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లు లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించుకోవచ్చని తెలిపారు. అనవసరమైన పెనాల్టీలకు గురికాకుండా పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు.

మోటార్ వెహికల్స్ యాక్ట్1988లోని సెక్షన్ 55 ప్రకారం నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాల రిజిస్ట్రేషన్‌పై రద్దు వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. వాహన యజమానులు రవాణా శాఖ నిబంధనలు పాటిస్తూ పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జగిత్యాల లో పలు వివాహ, శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పలు వివాహాలు, శుభకార్యాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

అనంతరం శుభకార్యాలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నూతన దంపతులు ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య మరియు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జేల్ల రవీందర్, కౌన్సిలర్ చాంద్ పాషా, పలువురు స్థానికులు, నాయకులు, కుటుంబ సభ్యులు,



బంధుమిత్రులు ఆత్మీయంగా పలకరించారు.

# విధి నిర్వహణలో అప్రమత్తతతొ పాటు వ్యక్తిగత భద్రత కూడా ముఖ్యమే. తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్,




ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, లాకప్, రైటర్స్ రూమ్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐతో స్టేషన్ పరిధిలోని పోలీసింగ్ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. సీసీటీఎన్ ఎస్ ఆన్‌లైన్ ప్రక్రియలు, డిజిటల్ అవర్ వినియోగం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రాత్రి వేళల్లో పెట్రోలింగ్, గ్రామాల సందర్శనలు తదితర అంశాలపై చర్చించారు. స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్స్ , రౌడీ షీట్స్ నిర్వహణ, వాటిలో ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర తనిఖీలు, నిఘా మరియు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. అలాగే గుడుంబా తయారీ, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని, అక్రమ మద్యం నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్, వాహన తనిఖీలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.

వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు, అనుమతులు, భద్రతా చర్యలు, నిర్వాహకులతో సమన్వయం తదితర అంశాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది సంఖ్య, వారి విధులు, బాధ్యతలు తదితర వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. స్థానిక బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా అవసరమైన రక్షణ పరికరాలు, విధి నిర్వహణకు సంబంధించిన సరైన లాఠీ, రక్షణ వస్తువులు వెంట తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజల భద్రత ఎంత ముఖ్యమో, విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమని ఎస్పీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత భద్రతా ప్రమాణాలను కూడా తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, విధుల పట్ల పూర్తి బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్. నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే.



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

హైదరాబాద్ చింతపల్లి మండల కేంద్రానికి చెందిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి సోదరుడు, ముచ్చర్ల రోజా–కృష్ణ కుమారుడు ముచ్చర్ల సాయి కిరణ్ గుడుగుంట్ల శివాని నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది హైదరాబాద్ బాలాపూర్‌లోని ఎస్ వైఆర్ కన్వెన్షన్ హాల్ (ఆర్‌సీఐ రోడ్) లో నిర్వహించిన ఈ నిశ్చితార్థ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సాయి కిరణ్– శివాని గార్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇరు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బీజేపీ నేతల ముందస్తు అరెస్టు.

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026



15వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.ఈనేపథ్యంలో తొర్రూరు మండలం లో పోలీసులు అర్ధరాత్రి బీజేపీ నేతలను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.బీజేపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షులు గట్టు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, బీజేవైఎం జిల్లా నాయకులు నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్, తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# అర్హులైన అందరూ పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే ఉద్దేశంతో, నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభమైందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత కలిగిన వారందరూ తప్పనిసరిగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే, గతంలో పెన్షన్ కోసం దరఖాస్తుచేసుకున్నవారు తమ దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదైందో లేదో సమీప గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఇప్పటికే ఆన్‌లైన్ అయి ఉంటే మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఆన్‌లైన్ కాకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులోపు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# గోడకొండ్ల గ్రామంలో ఘనంగా బోనాల పండుగ. కేతావత్ బీల్యా నాయక్ కి ఘన స్వాగతం పలికిన ప్రజానికం.





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గోన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ వేలాది మంది తో ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ నాపై అబిమానంతో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన స్థానిక ప్రజా ప్రతినిధులు,నా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆ అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు పశువులు ఆరోగ్యంగా ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా మెలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశగోని వెంకటయ్య,ఉప సర్పంచ్ ఖలీల్ భాహి,అంకం శ్రీను,గనగోని అశోక్,పర్వతాలు, గ్యార పోషయ్య,బోడ్డు మధు, పోలేపల్లి నరేష్,ఆర్కపల్లి శేఖర్,బాదేపల్లి లాలు,మదారు,శ్రావణ్, శివ,సాయి మహేష్,రవి,హరి నాయక్, జైపాల్ నాయక్, స్థానిక నాయకులు,వీరాబిమానులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**బిదేవుని పడకల్ ఆలయ అభివృద్ధికి రూ.2,30,000 /-(రెండు లక్షల ముప్పై వేలతో) సహకారం..**

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

కల్వకుర్తినియోజకవర్గంతలకొండపల్లిమండలం,

దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి ఐకృత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.2,30,000 /-(రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో)ముఖ్యంగా ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు,సంప్రదాయాలకుప్రతీకలుగానిలుస్తాయని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో రెండు గ్రామాల ప్రజలు సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సునీత దోకూరి ప్రభాకర్ రెడ్డి,కానుగుల అనిత మల్లేష్,ఉప సర్పంచ్ అంబటి వెంకటేశ్,మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,వార్డుసభ్యులు స్వామి గౌడ్,సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య,నరసింహలతోపాటుగ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు, యువత్,మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు .ఈ కార్యక్రమం లో నాయకులు మహమ్మద్ సాజిద్ , కట్టినీడు నాగరాజు, (అబ్దుల్ మన్నాను సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి జనరల్ సెక్రటరీ )మహి ప్రీథ్వీ రాజ్ మరియు మహిళా



నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.37 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**-రూ.3.37 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**-వరదలతో దెబ్బతిన్న రహదారులకు పునరుజ్జీవనం**

**-ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రత్యేక చొరవ**

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెనుగంచిప్రోలు, వత్సవాయి మండల పరిధిలోని దెబ్బతిన్న ఆర్అండ్‌బీ రహదారుల పునర్నిర్మాణ పనులకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం శంకుస్థాపన చేశారు. పెనుగంచిప్రోలు శృతి కన్వెన్షన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సహకారం, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రూ.3.37 కోట్లతో సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారుల పునర్నిర్మాణ పెనుగంచిప్రోలు,వత్సవాయి మండల పరిధిలోని ముచ్చింతల, వత్సవాయి, వేమవరం, గుమ్మడిదూరు, అనిగండ్లపాడు, కాకరవాయి తదితర ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులను సుమారు రూ.3 కోట్ల 37 లక్షల వ్యయంతో, దాదాపు 8 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపడుతున్నారు.

ఈ రహదారుల పునర్నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా రవాణా వాహనాలు, ద్విచక్ర వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారులు, విద్య, తాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు త్వరితగతిన జరిగేలా ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా వరదలతో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం, సురక్షితమైన రాకపోకలకు రహదారులను అందుబాటులోకి తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రజా పోరుబాటతో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు

**-కూటమి పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధి అటకెక్కింది: తన్నీరు నాగేశ్వరరావు**

**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ విజయం ఖాయం**

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026





జగ్గయ్యపేట పట్టణంలో "గడపగడపకు ప్రజా పోరుబాట" కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం ఉత్సాహంగానిర్వహించారు.

జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని 13వ వార్డులో ప్రతి గడపను తట్టి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి మౌలిక వసతులను మెరుగుపరిచామని, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో అభివృద్ధి పనులతో ముందుకు సాగిన మున్సిపాలిటీ నేడు నిర్లక్ష్యానికి గురవుతోందని, పారిశుధ్యం పడకేసిందని, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి కార్యాలయాల్లో కూర్చుని ప్రకటనలు చేయడం కాదని, ప్రజల గడప వద్దకు వెళ్లి వారి కష్టాలను కళ్లారా చూడాలనే ఉద్దేశంతోనే "గడపగడపకు ప్రజా పోరుబాట" చేపట్టామని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు.

ప్రతి వార్డులో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను నమోదు చేసుకొని, ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ గీతం ఎగరవేయడం ఖాయమని తన్నీరు నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత కూటమి పాలనను బేరీజు వేసుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజా తీర్పు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుందని అన్నారు.

ప్రజల సమస్యలను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్, వార్డ్ అధ్యక్షులు ఆటిపాముల వెంకన్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, పాల్గొన్నారు.

# గ్రామాల విలీనం భాధ్యత ఎమ్మెల్యే నానాజీ తీసుకోవాలి....24 గంటల నిరాహారదీక్షలో సిపిఎం డిమాండ్







ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

దశాబ్దన్నర కాలంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజా పాలనకు దూరం చేస్తున్న కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి, రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడిలకు బ్యూరోక్రసి పాలన నుండి విముక్తి చేసే భాధ్యత కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తీసుకోవాలనీ సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ గ్రామాలను కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చేసి కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం కోరుతుందనీ, ఈ డిమాండ్ తోనే నానాజీ ప్రయాణం చేసి నేడు చట్ట సభకు ఎన్నికయ్యారనీ సిపిఎం గుర్తు చేసింది. ఈ డిమాండ్ సాధనకు సిపిఎం చేపట్టిన నిరవధిక పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వద్ద 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభమైంది. దీక్షలను ప్రారంభిస్తూ సిపిఎం కాకినాడ రూరల్ కమిటీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ నాలుగేళ్లుగా రూరల్ గ్రామాలకు 15 ఏళ్లుగా ఎన్నికలు లేకపోవడం ప్రభుత్వాల తప్పిదంగా విమర్శించారు. రూరల్ నుండి ఎన్నికైన ప్రతి ఎమ్మెల్యే రూరల్ గ్రామాలను బంగారు బాతుగానే భావిస్తున్నారుగానీ గ్రామాల అభివృద్ధిని ప్రజల అభివృద్ధిని వారి స్వార్థ ప్రయోజనాలకు బలి చేస్తున్నారని విమర్శించారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల లోపులో ఈ గ్రామాల విలీన ప్రక్రియ పూర్తిచేసి వెంటనే కార్యకర్త కార్పొరేషన్ ఎన్నికలు పెట్టేవరకు సిపిఎం నిరంతర పోరాటం చేపడుతుందని, ఈ తాత్సార్యం వెనుక ఉన్న కుట్రలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్దింశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి కార్పొరేషన్ లో విలీనం కావలసిన గ్రామాలను విలీనం చేయడం కోసం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక బాధ్యత తీసుకొని శ్రద్ధతో కోర్టులో కేసులు వేసిన పిటీషర్లతో మాట్లాడుతూ కేసులను విరమింప చేసి గ్రామాల విలువ ప్రక్రియ పూర్తి చేయడం, తద్వారా రాజమండ్రి కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం చేస్తున్న పద్ధతిని కాకినాడ ఎమ్మెల్యే నానాజీ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నీ ఆచరణలోకి తెమ్మని ప్రభుత్వంపైనే ఒత్తిడి తీసుకురావలసిరావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పౌరసంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ గవర్నర్ ఆర్డినెన్స్ ఉన్నందున గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగే అవకాశం లేదని, కార్పొరేషన్ ఎన్నికలు జరగాలంటే డివిజన్ సంఖ్య పెంచాలని, ఈ రెండిటికీ పరిష్కారం ఇదే ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణయం మేరకు గ్రామాల విలీనం ఒకటే పరిష్కార మార్గమని, అందుకు ప్రభుత్వం సమ్మతించాలని ఇందుకోసం జరుగుతున్న ప్రజా పోరాటాన్ని పౌర సంక్షేమ సంఘం సంపూర్ణంగా బలపరుస్తుందని చెప్పారు. ముందుగా దీక్షాపరులకు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, ప్రముఖ అంబేద్కర్ వాది అయితాబత్తుల రామేశ్వరరావు, జయప్రకాష్ నారాయణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జోగా అప్పారావు, ఇందిరమ్మ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ నాయకులు అంకం సుబ్రహ్మణ్యం, ఆర్ ఎస్ పి నాయకులు ఆర్. సతీష్ పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. నిరాహార దీక్ష చేస్తున్న వారిలో సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయకుమార్, తొట్టిపూడి రాజా, వాసంశెట్టి చంద్రావు, మా ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఎం రామ్మోహన్, పి ఆర్ జి సి కాలనీ అధ్యక్షులు ఉప్పాడ సత్యనారాయణరెడ్డి, మహిళా నాయకులు నాగదేవి, మహాలక్ష్మి, అమ్మాజీ ఉన్నారు. ఈ దీక్షలు మంగళవారం ఉదయం 10 గంటలకు ముగిస్థాయి. మోర్త రాజశేఖర్ నిరాహారదీక్షకు సిపిఎం జిల్లా పార్టీ గా సంఘీభావం తెలియజేసారు. ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఐలు ) నాయకురాలు కె. కనకదుర్గభవాని, విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్ మొగలి లక్ష్మణమూర్తి, రమణయ్యపేట పౌర సంఘం నాయకులు అంబటి రామకృష్ణ, తూరంగి నుండి రమేష్ మద్దతు తెలియజేశారు. వాకలపూడి ప్రాంతం నుండి పెద్ద ఎత్తున కార్మికుల నిరాహార దీక్షకు సంఘీభావంగా పాల్గొన్నారు. ఇంద్రపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు పెంకె రాధా మనోహర్ నాయకత్వంలో కార్యకర్త బృందం సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## జగ్గయ్యపేటలో దోమలు, వీధి కుక్కల బెడద
## ప్రజల ఆరోగ్యం, భద్రతపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలి




ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జగ్గయ్యపేట పట్టణంలో దోమలు, వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రతరం అవుతోందని సామాజికవేత్త శ్రీరామ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడం, నీరు నిల్వ ఉండటం, ఖాళీ స్థలాల్లో పారిశుద్ధ్య లోపాలు దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయని అన్నారు.

ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ప్రజలు ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేని పరిస్థితి ఉందని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహనదారుల భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు.

దోమల నియంత్రణకు నిరంతర ఫాగింగ్, డ్రైనేజీల శుభ్రత, నిల్వ నీటి ప్రాంతాల గుర్తింపు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వీధి కుక్కల సమస్యకు స్టెరిలైజేషన్, యాంటీ-రేబిస్ వ్యాక్సినేషన్, చెత్త నిర్వహణ వంటి శాస్త్రీయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి వార్డులో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ప్రజల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించే విధంగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. "ప్రజలు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సురక్షితమైన పట్టణంలో జీవించే హక్కు కలిగి ఉన్నారు. దోమలు, వీధి కుక్కల సమస్యను చిన్న విషయంగా చూడకుండా మున్సిపల్ అధికారులు తక్షణమే శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి" అని సామాజికవేత్త శ్రీరామ్ సింగ్ డిమాండ్ చేశారు.

## కార్మిక సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ జయప్రదం చేయండి...మద్దాల ప్రభాకరరావుసి ఐ టి యు మండల కార్యదర్శి

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఎర్రుపాలెం మండల సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భనిగండ్లపాడు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా,అంగన్వాడి ,స్కీం వర్కర్స్, ఆధ్వర్యంలో జరుగు హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ఆశా,అంగన్వాడీ, స్కీం వర్కర్స్ సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, ఈఎస్ఐపీఎఫ్ సదుపాయం కల్పిస్తూ బీమా సౌకర్యం కల్పించాలని కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం



అసెంబ్లీ సమావేశంలో చర్చ జరగాలని వారి డిమాండ్స్ పరిష్కారం కావాలని కోరుతూ ఈ నెల సెప్టెంబర్ 8 ,9 తారీకుల్లో చలో హైదరాబాద్ (చలో అసెంబ్లీ) జయప్రదం కై వివిధ అధికారులకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి,ధనలక్ష్మీ విజయ,విమల, కుమారి రమాదేవి, రుక్మిణి సుజాత,నాగమణి తదితరులు పాల్గొన్నారు

## 24 గంటల్లోనే బాలుడి అపహరణ కేసును ఛేదించిన నిజామాబాద్ పోలీసులు
## బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగింత



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఈనెల 5న ఉదయం 10గంటల సమయంలో, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం నుండి సుమారు రెండున్నర సంవత్సరాల వయస్సు గల బాలుడు వేదాంష్ ను ఇద్దరు వ్యక్తులు మాయమాటలు చెప్పి అపహరించిన సంఘటన జరిగింది.ఈ ఘటనపై బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీస్ కమిషనర్, నిజామాబాద్ ఆదేశాలు పర్యవేక్షణలో బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వెంటనే విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.

ఈ ఆపరేషన్‌లో టౌన్-I పోలీస్,, సిసిఎస్, క్రైమ్ మరియు టెక్నికల్ టీమ్స్ సమన్వయంతో పనిచేశాయి. వివిధ ప్రాంతాల్లోని సిసి టీవీల కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించడం, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం, అనుమానితుల కదలికలను గుర్తించడం వంటి చర్యలను నిరంతరం చేపట్టారు.పోలీస్ బృందాలు రాత్రింబవళ్లు నిరంతరంగా నిర్వహించిన గాలింపు దర్యాప్తు చర్యల ఫలితంగా, కేవలం 24 గంటల్లోనే సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ గ్రామంలో బాలుడు వేదాంష్ ఆచూకీని గుర్తించి, అతనిని సురక్షితంగా రక్షించడం జరిగింది.ఈ కేసులో నిందితులుగా గుర్తించిన: కోతాడి సుజాత, నిజాంపేట్ గ్రామం, మెదక్ జిల్లా, ప్రస్తుతం మేడ్చల్‌లో నివాసం. కోతాడి యెల్లం,, నిజాంపేట్ గ్రామం, మెదక్ జిల్లా, ప్రస్తుతం మేడ్చల్‌లో నివాసం.

అనే ఇద్దరిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది.రక్షించిన బాలుడు వేదాంష్, వయస్సు 2½ సంవత్సరాలు,కు అవసరమైన వైద్యపరీక్షలు , చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం ఆదివారం అతని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరుగుతుంది.ఈ కేసును 24 గంటల్లోనే ఛేదించి బాలుడిని సురక్షితంగా రక్షించడంలో టౌన్-I సిసిఎస్, క్రైమ్, సివిల్ , టెక్నికల్ టీమ్స్ సమన్వయంతో చేసిన కృషి, అలాగే సంగారెడ్డి జిల్లా పోలీసుల సహకారం ఎంతో కీలకంగా నిలిచింది.

బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించేందుకు కృషి చేసిన అధికారులు , పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## వేల్పూర్: కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేదని ప్రజావాణిలో ఫిర్యాదు

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

వేల్పూర్ మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు అందరు కలిసి ఫిర్యాదు చేశారు కాంగ్రెస్ అబద్దాల మాటలు చెప్పి ఇచ్చిన మాటలను నిలబెట్టకుండా తప్పుడు హామీలు ఇచ్చి ఆ హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ లొంగదీసుకుంటున్నారని జనాలను నమ్మించి మోసం చేశారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బి ఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కాంగ్రెస్ 420 హామీలను నెరవేర్చలేదని టిఆర్ఎస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు హామీలను



అమలు చేయాలని ఎంపీడీవో రఘురాంకు వినతిపత్రం అందజేశారు.

## మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేయాలి....కాకినాడలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల భారీ నిరసన ర్యాలీ

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

మెగా పోలీస్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు శారదమ్మ గుడి సర్కిల్‌కు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా "లోకేష్ జాబ్ ఎక్కడ?", "మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేయాలి" అంటూ అభ్యర్థులు నినాదాలు చేశారు. పోలీస్ ఉద్యోగాల కోసం చాలాకాలంగా సిద్ధమవుతున్న తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని వారు కోరారు. శారదమ్మ గుడి సర్కిల్ వద్ద కొంతసేపు నిరసన తెలిపిన అనంతరం అభ్యర్థులు భారీ ర్యాలీగా కలెక్టరేట్ వైపు తరలివెళ్లారు.




పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో జాప్యం కారణంగా వేలాది మంది అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటూ, పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేసి, నియామక ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని, వయోపరిమితి తదితర అంశాల్లో అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై ప్రజావాణిలో బి ఆర్ ఎస్ నాయకులు పిర్యాదు

**-420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్**

**-ఫిర్యాదు చేసిన మంధా మరియదాసుకు మద్దతుగా నిలిచిన మధిర బీఆర్ఎస్ నాయకులు**

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ రాయపట్నం గ్రామానికి చెందిన మంధా మరియదాసు ఈరోజు మధిర మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు.



గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించి, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని.ప్రజలు ప్రభుత్వ హామీలను ప్రశ్నించినప్పుడు అక్రమ కేసులు పెట్టకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.మంధా మరియదాసుకు బీఆర్ఎస్ నాయకుల మద్దతుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల అమలుపై మంధా మరియదాసు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, ఆయనకు మద్దతుగా మధిర బీఆర్ఎస్ నాయకులు కూడా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి ప్రసాద్, వంకాయలపాటి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, చిదిరాల రాంబాబు, వీరారెడ్డి, కోటి రెడ్డి, వేల్పుల శ్రీను, గుగులోత్ కృష్ణ, రాయుడు భరయ్య, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ప్రచారానికే పరిమితం చేయకుండా, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని మంధా మరియదాసు, ఆయనకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పీఠం జనసేనకేనా? కూటమి పదవుల పంపకంలో ఈసారి జనసేనకు అవకాశం ఉందా? మూడు పార్టీల్లోనూ ఆసక్తికర చర్చ.

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరికి దక్కనుందన్న అంశం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వివిధ పదవుల్లో కూటమి భాగస్వామ్య పార్టీలకు ప్రాధాన్యం లభిస్తున్న నేపథ్యంలో, ఈసారి జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవిని జనసేనకు కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది.

ఇప్పటివరకు కూటమి ప్రభుత్వంలో పదవుల విషయంలో టీడీపీకి అధిక ప్రాధాన్యం దక్కిందన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతున్న నేపథ్యంలో, జనసేనకు కూడా అవకాశం కల్పించాలనే ఆలోచనలో భాగంగానే జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవిపై చర్చ జరుగుతోందా ? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మరోవైపు చైర్మన్ పదవిపై టీడీపీ వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంది. మున్సిపల్ రాజకీయాల్లో తమ బలం,కౌన్సిలర్ల సమీకరణాలు తదితర అంశాల ఆధారంగా పదవి తమకే కొనసాగుతుందన్న అంచనాలు కొందరు నేతల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

దీంతో టీడీపీజనసేన మధ్య చైర్మన్ పదవి అంశం ఎలాంటి మలుపు తిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ కూడా కూటమి పార్టీల మధ్య జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

కూటమి పార్టీల మధ్య ఏదైనా విభేదం ఏర్పడితే మున్సిపల్ రాజకీయాల్లో దాని ప్రభావం ఎలా ఉంటుందన్నదానిపై వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లోనూ లెక్కలు మొదలయ్యాయని సమాచారం.

ఒకవైపు టీడీపీ,మరోవైపు జనసేన.. మధ్యలో వైఎస్ఆర్‌సీపీ వ్యూహాలు.. ఇలా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవి చుట్టూ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.

జనసేనకు చైర్మన్ పదవి కేటాయించే విషయంపై కూటమి స్థాయిలో నిర్ణయం తీసుకున్నారా ? లేక ఇది కేవలం స్థానికంగా జరుగుతున్న ప్రచారమేనా ?




అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

అధికారిక ప్రకటన వెలువడే వరకు ఎవరికి పదవి ఖరారైందని చెప్పే పరిస్థితి లేకపోయినా,జనసేనకు చైర్మన్ పీఠం దక్కనుందన్న ప్రచారం మాత్రం జగ్గయ్యపేట రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. చివరకు కూటమి అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది ? టీడీపీకి కొనసాగింపునిస్తుందా ? లేక జనసేనకు అవకాశం కల్పిస్తుందా ? అన్నది వేచి చూడాల్సిందే.

## ప్రజావాణి కార్యక్రమాన్ని పారా దర్శకంగా వేగంగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ స్నేహా శబరీస్



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.

అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, న్యాయ సేవ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్, అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రక్రియలో ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

ప్రజావాణికి వచ్చే అర్జీదారులు తమ దరఖాస్తును



స్పష్టమైన అక్షరాలతో రాయాలి. వినతిపత్రంలో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని,సమస్యకు సంబంధించిన అవసరమైన ధృవీకరణ పత్రాలు (ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మొదలైనవి) నకళ్లను (జిరాక్స్ )అర్జీకి జత చేయాలని ప్రజావాణి నిర్వహించే రోజున (ప్రతి సోమవారం) ఉదయం 10:30 గంటల లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు,

టోకెన్ ప్రాతిపదికన మాత్రమే అధికారులను కలవాల్సి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించి, సహకరించాలి.

పాత దరఖాస్తులు: ఇదివరకే దరఖాస్తు చేసుకుని ఉంటే, ఆ పాత దరఖాస్తు లేదా ఐడీ నంబర్‌ను కొత్త అర్జీతో పాటు సమర్పించాలి.

జిల్లాలోని అన్ని శాఖల ముఖ్య అధికారులు ప్రజావాణికి ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తప్పనిసరిగా హాజరుకావాలి. అత్యవసర పరిస్థితి ఉంటే మినహా ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు కాకూడదు.త్వరితగతిన పరిష్కారం: స్వీకరించిన అర్జీలను, నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించాక్షేత్రస్థాయి పరిశీలన: సమస్య తీవ్రతను బట్టి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి స్వయంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు, దరఖాస్తుపై తీసుకున్న చర్యలు లేదా తిరస్కరించడానికి గల సరైన కారణాలను అర్జీదారునికి లిఖితపూర్వకంగా లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేయాలనీ,

ఆన్‌లైన్ స్టేటస్ అప్‌డేట్: ప్రజావాణి పోర్టల్‌లో అర్జీల స్థితిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు.

ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరడమైనది.

అంతరం వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను వినియోగించాలని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు,

వివిధ విభాగాలకు చెందిన మొత్తం (144) దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత విభాగాలకు తగు చర్య నిమిత్తం వెంటనే పంపడం జరిగిందని అన్నారు,

అంతకముందు నారాయణపురం గ్రామస్తులు దారావత్ రవి నాయక్, యమునా సర్పంచ్, కైక, వెంకట్ రెడ్డి, సుమన్, శ్రీలత లకు పట్టాదార్ పాస్ బుక్కులు అందజేశారు,

ఈ కార్యక్రమంలో అని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలో గల ప్రతీ గ్రామంలో



ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఆడపిల్ల జన్మిస్తే 5వేల రూపాయలు నగదు మరియు కిట్టు తన సొంతంగా అందిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఎ డాక్టర్ హకీమ్ లిఖు= జన్మదిన వేడుకల సందర్భంగా హామీ ఇవ్వడంతో పాత పోతంగల్ గ్రామానికి చెందిన బొంబాయి దేవత, బబ్లు దంపతులకు ఆడపిల్ల జన్మించడంతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పోతంగల్ మండల కేంద్రంలో డాక్టర్ హకీమ్ జన్మించిన ఆడపిల్లకు 5వేల రూపాయలు కిట్టు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఎంఏ హకీమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్ల ప్రసవిస్తే కెసిఆర్ కిట్టు,నగదు ఇచ్చేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకం తీసివేశారని, కేటీఆర్ జన్మదిన వేడుకలలో డాక్టర్ హకీమ్ పోతంగల్ మండలంలో ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తే 5వేల రూపాయలు నగదు కిట్టు ఇస్తానని హామీ ఇచ్చిన డాక్టర్ హకీమ్ పోతంగల్ లో మాజీ ఎంమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో లబ్దిదారులకు డాక్టర్ హకీమ్ అందించారు ఈ కార్యక్రమంలో తోట ఆగన్న, మాజీ రైతుబంధు అధ్యక్షులు అంజన్న, ఎం శ్రీనన్న, మాజీ జడ్పీటీసీ నార్ల రత్నాకర్, మోరీల్ శ్రీనివాస్,బాన్సువాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుభేర్, పోతంగల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుదం నవీన్, సీనియర్ నాయకులు డాక్టర్ ఎంఏ హకీమ్,తేల్ల రవికుమార్, మోరే కిషన్, బీర్కూర్ ధర్మ తేజ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## -డోర్నకల్గద్వాల రైల్వే లైన్కు రైల్వే బోర్డు ఆమోదం చారిత్రాత్మకం.




ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

రూ. 8,993.77 కోట్లతో 308.28 కి.మీ డోర్నకల్గద్వాల లైన్కు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నిధుల భాగస్వామ్యం ప్రకటించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలి.

డోర్నకల్మల్కన్గిరి, డోర్నకల్గద్వాల లైన్లతో అంతర్రాష్ట్ర రవాణా హబ్గా మారనున్న డోర్నకల్

డోర్నకల్మిర్యాలగూడ, డోర్నకల్ఇల్లందురామగుండం సింగరేణి లైన్ల డీపీఆర్లను కూడా త్వరగా ఆమోదించాలి.

తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన డోర్నకల్ గద్వాల నూతన రైల్వే ప్రాజెక్టుకు రూ. 8,993.77 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే బోర్డు ఆమోదం తెలపడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డి. వై. గిరి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే బోర్డు విధించిన షరతు మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రాజెక్టులో తమ వాటా నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఆమోదం పొందిన మల్కన్గిరి ప్రాజెక్టుకు తోడు ఈ గద్వాల లైన్ అనుసంధానమైతే, డోర్నకల్ జంక్షన్ కేంద్రంగా తూర్పు భారత్ (ఒడిశా/ఛత్తీస్గఢ్) నుండి దక్షిణ భారత్ (కర్ణాటక/రాయలసీమ)కు 300 కి.మీలకు పైగా దూరం తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే రైల్వే బోర్డు వద్ద ప్రస్తుతం పెండింగ్లో ఉన్న డోర్నకల్మిర్యాలగూడ డీపీఆర్తో పాటు డోర్నకల్ఇల్లందురామగుండం సింగరేణి కారిడార్ను కూడా వెంటనే మంజూరు చేసి డోర్నకల్ను దేశంలోనే అతిపెద్ద లాజిస్టిక్స్ హబ్గా డోర్నకల్ ను తీర్చిదిద్దాలని కేంద్రాన్ని ప్రభుత్వాన్ని కేంద్ర స్కిల్ డేవలప్ శాఖ మంత్రి చౌదరి జయంత్ సింగ్ ద్వారా కోరారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు స్పందించి ఆయా రైల్వే ప్రాజెక్టుల మంజూరు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి జయంత్ సింగ్ కి డి. వై. గిరి కృతజ్ఞతలు తెలిపారు.

## బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే అన్ని రకాల కూరగాయల సాగు చేయాలి.





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జిల్లా కలెక్టర్ మేడం స్నేహ శబరిష్ ఆదేశాలు ప్రకారం మిషన్ వైవిధ్యం కార్యక్రమం ద్వారా పంట మార్పిడి ప్రోత్సాహం: మన జిల్లా డిమాండ్ ప్రకారం పదివేల ఎకరాల లో కూరగాయలు సాగు చేయాల్సివుంది. కానీ సాగు రెండు వేల ఎకరాలలో సాగు అవుతుంది. సాగు పెంచాలి – ఆర్థికం గా ఎదగాలి. కూరగాయల సాగు తో లక్షల రూపాయల ఆదాయం – గ్రామీణ యువత కు & స్వయం సహాయక సంఘాల కు స్వయం ఉపాధి – ప్రభుత్వంద్వారాపలురాయితీలు. ,

సోమవారం నెల్లికుదురు మండలం సీతారాంపురం గ్రామంలో కూరగాయల పందిరి సాగు, మల్చింగ్ క్షేత్ర సందర్శన. కూరగాయలు అయిన టమోటా,వంగ, బెండ, బీర, సొర, కాకర, పచ్చి మిరప, గోరు చిక్కుడు, ఆకు కూరలు, బీట్ రూట్ , క్యారెట్, ముల్లంగి, క్యాబేజీ, కాలీఫ్లవర్ , కంద, చేమ, దొండ, పొట్ల, ఉల్లి, తదితర నిత్యం వాడే కూరగాయలకు మార్కెట్ డిమాండ్ ఉన్నది. సంవత్సరానికి 3 నుండి 4 పంటలు తీసుకుని, ఎకరానికి రెండు లక్షల పైగా ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు.

సాఫ్ట్వేర్ ఉద్యోగి వలె ప్రతి నెల ఆదాయం వచ్చును. వరి, మొక్కజొన్న, ప్రత్తి, మిరప సాగు విస్తీర్ణం తగ్గించి ఈ కూరగాయల పంటల ను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. క్యాన్సర్ నివారణ కు ముఖ్యమైనవి అన్ని రకాల కూరగాయలు అని వాటిని ప్రకృతి సేద్యం తో సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దుజిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా









ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా,నిర్ణీతగడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్పై అత్యంతహేయంగా అవమానపరంగా కించపరుస్తూ మాట్లాడిన తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు స్పీకర్ను అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి డిమాండ్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

శాసనసభ స్పీకర్ పై అత్యంత హేయంగా, అవమానకరంగా, కించపరుస్తూ శాసనమండలి సభ్యుడు మాట్లాడిన తీరును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. శాసనసభ చరిత్రలో ఇదొక చీకటి రోజుగా అభివర్ణించారు. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకుడు కే చంద్రశేఖర్ రావు సభకు క్షమాపణలు చెప్పాలని కోరారు.



శాసనసభ ప్రాంగణ పరిధిలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు మాట్లాడిన విషయాన్ని అసెంబ్లీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లేవనెత్తిన అంశంపై ముఖ్యమంత్రి స్పందించారు. స్పీకర్ పై దుర్భాషలాడిన సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెప్పారు. "ఇది అత్యంత తీవ్రమైన నేరం. సభా ప్రాంగణంలో సభాపతి గారిపై అంత అభ్యంతరకరమైన భాష. సభాపతి గారిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడారు. ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు. ఇది అందరికీ జరిగిన అవమానం" అని ముఖ్యమంత్రి సభ దృష్టికి తెచ్చారు. స్పీకర్ పై అత్యంత హేయంగా దుర్భాషలాడిన సభ్యుడిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని శాసనమండలి చైర్మన్ ని కోరాలని చెప్పారు. "శాసనసభ స్పీకర్ పై అత్యంత హేయంగా మాట్లాడిన సంఘటన తెలంగాణ సమాజ ఆత్మగౌరవానికి గాయమైంది. తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు. 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అడ్డగోలుగా ఏం మాట్లాడినా చెల్లుతుందని అనుకునే వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశం ఒక శాసనసభ్యుడికి సంబంధించిన సమస్య కాదని. రాజకీయాలకు అతీతంగా సభలోని ప్రతి సభ్యుడు స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు.స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నాం. మనందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా మనం వ్యవహరించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలి" భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఇంతటి దుర్మార్గమైన మాటలు ఎవరూ మాట్లాడలేదని అన్నారు.ఈ సంప్రదాయం మంచిది కాదని, దీన్ని క్షమించి ఊరుకుంటే ఇక చట్ట సభ పట్ల ఏమాత్రం గౌరవం ఉండదని హెచ్చరించారు. దుర్మార్గమైన భాష మాట్లాడటం బాధాకరమని, ఆ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించి సమాజానికి మంచి సందేశం పంపించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎస్. ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పడాల తిరుపతి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026

**అందుకున్న ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ పడాల తిరుపతి అభినందించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి**







ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

బోధనలో బంగారు బాటడ పరిశోధనలో ప్రతిభడ సేవలో స్ఫూర్తి ఎస్. ఆర్ .ఆర్ ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్. డా .పడాల తిరుపతికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం -2026

కరీంనగర్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కరీంనగర్ బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పడాల తిరుపతికి "రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు2026" లభించింది. బోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శకత్వం, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక సేవ తదితర రంగాల్లో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేశారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి యోగితా రానా మరియు కళాశాల విద్య కమిషనర్ శ్రీమతి శ్రీ దేవసేన చేతుల మీదుగా డా. పడాల తిరుపతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీసీజీట ఏ అధ్యక్షులు సురేందర్ రెడ్డి స్వయంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రధానోత్సవం వేడుకలలో పాల్గొని అవార్డు గ్రహీతను అభినందించారు.

డా. పడాల తిరుపతి గత 22 సంవత్సరాలుగా బోధనా రంగంలో, 17 సంవత్సరాలుగా పరిశోధనా రంగంలో సేవలందిస్తున్నారు. వృక్షశాస్త్రం, జీవ వైవిధ్యం, బయోటెక్నాలజీ, పర్యావరణ శాస్త్రం, ఔషధ మొక్కలు, మొక్కల సంరక్షణ వంటి విభిన్న అంశాల్లో పరిశోధనలు నిర్వహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఇప్పటివరకు 11 పుస్తకాలను ప్రచురించి, పలు పుస్తక అధ్యాయాలకు రచయితగా, సహ రచయితగా సేవలందించారు.

విద్యార్థుల ఉన్నత విద్య, పోటీ పరీక్షల విజయానికి ఆయన అందిస్తున్న ఉచిత ఆన్లైన్ బోటనీ కోచింగ్ విశేషంగా ప్రశంసలు అందుకుంది. సీపీజీట్ , సెట్ , నీట్ , జెల్ , డీల్ , పీజీటీ వంటి పరీక్షలకు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ అనేక మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు తోడ్పడ్డారు. అలాగే విద్యార్థుల పరిశోధనా ప్రాజెక్టులు, శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధికి నిరంతరం మార్గనిర్దేశం చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, బొటానికల్ మరియు హెర్బల్ గార్డెన్ల అభివృద్ధి, ఎకో క్లబ్ కార్యక్రమాలు, తెలంగాణకు హరితహారం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, ఎన్ ఎస్ ఎస్ ద్వారా రక్తదాన శిబిరాలు మరియు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా డా. పడాల తిరుపతి చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, డా. పడాల తిరుపతి బోధన, పరిశోధన, విద్యార్థుల అభ్యున్నతి మరియు సామాజిక సేవలో చూపుతున్న అంకితభావం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయనకు రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గౌరవం కళాశాలకు, కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు.

ఇప్పటికే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు2023, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు- 2025, తదితర అనేక గౌరవాలు అందుకున్న డా. పడాల తిరుపతికి తాజాగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు2026 లభించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

"బోధనను బాధ్యతగా, పరిశోధనను సాధనగా, విద్యార్థుల విజయాన్ని లక్ష్యంగా, సమాజ సేవను ధ్యేయంగా" కొనసాగిస్తున్న డా. పడాల తిరుపతికి లభించిన ఈ రాష్ట్ర స్థాయి పురస్కారం ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ చనిపోయిన తర్వాత నేత్రదానం చేస్తే-కళ్ళు లేని ఇద్దరికీ వెలుగు ఇవ్వవచ్చు:-పి.షేక్షావలి(కంటి వైద్య నిపుణులు)








ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026:-

పాములపాడు మండలంలో సోమవారము జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పాములపాడులోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్యనిపుణులు పి.షేక్షావలి ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు పి.షేక్షావలి మాట్లాడుతూ విద్యార్థులకు నేత్రదానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో నేత్రదానం ద్వారా మరణానంతరం ఇద్దరు అంధులకు చూపు కల్పించే అవకాశం ఉందని వైద్యులు వివరించారు. మరణించిన వ్యక్తి నుంచి వీలైనంతత్వరగా, సాధారణంగా ఆరు గంటల్లోపు కార్నియాను సేకరించడం ద్వారా చూపులేని వారికి వెలుగును అందించవచ్చని తెలిపారు.

నేత్రదానం చేయడం వల్ల దాత కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, నేత్రాలను సేకరించే ప్రక్రియ తక్కువ సమయంలోనే పూర్తవుతుందని చెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా అనేక సందర్భాల్లో నేత్రదానం చేయవచ్చని, ప్రజలు అపోహలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలని వైద్యులు సూచించారు. కంటి చూపు కోల్పోయిన వారికి చనిపోయిన కళ్ళు దానం చేయడం వలన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహనపెంచుకుని, తమ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా నేత్రదానం ప్రాధాన్యత గురించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈవి.నాగలక్ష్మి దేవి, సిహెచ్ఓ జి.అన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున, హెల్త్ సూపర్వైజర్ లు ఏం.మద్దయ్య, పద్మావతి, ఫార్మసిస్టు మూసా సలాం, ఎంఎన్ఓ లు ఎన్.శాలు భాష, సి.హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ జి.నారాయణ దాసు, ల్యాబ్ టెక్నీషియన్ పి.నాగేశ్వరరావు, అటెండర్ ఎన్.పుల్లయ్య, పాఠశాల హెచ్ఎం ఎన్.శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కలబండి.రాజశేఖర్, హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, సుబ్బనాయక్ రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుస్సేన్, ద్రాక్షాయని బాయి, సుహాసిని, చిన్న భారతి, శివ నాగలక్ష్మి, జయలత, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, రవీంద్ర నాయుడు, రమణి బాయి, మురళి రంగారెడ్డి, రామకృష్ణ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామమూర్తి, పిహెచ్సి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణికి 9 దరఖాస్తులు.




ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

చింతపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో నోడల్ అధికారి సుజాత తెలిపారు రెవెన్యూ 7 ఫారెస్ట్ ఒకటి ఎంపీడీవో ఒకటి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుజాత తెలిపారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు వివిధ సమస్యలను అతి త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అన్ని మండలాల ఎంపిడివోలతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోల లాగిన్ ల నుంచి పై స్థాయికి వెంట వెంటనే పంపాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరిత గతిని పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026



ఖిల్లా ఘనపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించారు. రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సిఈఓ సుదర్శన్ రెడ్డి, సోమవారం సాయంత్రం ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఈఓ జిల్లాల వారీగా పూర్తి చేసిన నోటీసుల జారీ, ఇంకా పెండింగ్ ఉన్న నోటీసులు, హియరింగ్ నిర్వహణ వివరాలు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ నోటీసులు, హియరింగ్ ప్రక్రియను ఉన్నతాధికారులకు వివరించారు. ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామన్నారు. వివిధ రకముల ఫారముల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**- అర్ధ వార్షిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ఈవీఎం (EVM) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు**

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు.

ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ తనిఖీలో ఎన్నికల సూపరెండెంట్ గఫర్, విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

# సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**


ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూభారతి 22, ఇందిరమ్మ ఇల్లు 09, పెన్షన్లు 05, ఇతర 25 మొత్తం 61 స్వీకరించారు.

అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.



అధికారులందరూ సమయ పాలన పాటించాలన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభించిన : తహసిల్దార్ విజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాంగణంలో మండల స్థాయి ఆటల పోటీలు సెలక్షన్ కం టోర్నమెంటు ను సోమవారం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల లో అన్నారు. దీని వలన సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రతి ఒక్కరు తేడా నైపుణ్యాన్నిపెంపొందించుకోవాలని అన్నారు. మండలంలోని 12 పాఠశాలలనుండి720 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో



మండల విద్యాధికారి సి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, పాఠశాలప్రధానోపాధ్యాయుడు శోభన్



బాబు పాఠశాలల పీడీలు క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.







ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లను సరి చేస్తామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ వంతుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికిఅవసరమైనఅన్నిచర్యలుతీసుకుంటామ ని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి శోభాయాత్రకు అనుకూలంగా మారుస్తామని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.వినాయక ఉత్సవాలు శాంతియుతంగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటాం:జిల్లా ఎస్పీ జానకి షర్మిల. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జన్మించిన ఆడపిల్లకు 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ ఎం ఏ హకీమ్

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలో గల ప్రతీ గ్రామంలో ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తే 5వేల రూపాయలు నగదు మరియు కిట్టు తన సొంతంగా అందిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఎ డాక్టర్ హకిమ్ కేటీర్ జన్మదిన వేడుకల సందర్బంగా హామీ ఇవ్వడంతో పాత పోతంగల్ గ్రామానికి చెందిన బొంబాయి దేవత, బబ్లు దంపతులకు ఆడపిల్ల జన్మించడంతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పోతంగల్ మండల కేంద్రంలో డాక్టర్ హకిమ్ జన్మించిన ఆడపిల్లకు 5వేల రూపాయలు కిట్టు అందజేశారు ఈ సందర్బంగా డాక్టర్ ఎంఎ హకిమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి



కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్ల ప్రసవిస్తే కెసిఆర్ కిట్టు,నగదు ఇచ్చేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకం తీసివేశారని, కేటీఆర్ జన్మదిన వేడుకలలో డాక్టర్ హకిమ్ పోతంగల్ మండలంలో ప్రసవంలో ఆడపిల్ల జన్మిస్తే 5వేల రూపాయలు నగదు కిట్టు ఇస్తానని హామీ ఇచ్చిన డాక్టర్ హకిమ్ పోతంగల్ లో మాజీ ఎంమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో లబ్దిదారులకు డాక్టర్ హకిమ్ అందించారు ఈ కార్యక్రమంలో తోట ఆగన్న, మాజీ రైతుబంధు అధ్యక్షులు అంజన్న, ఎం శ్రీనన్న, మాజీ జడ్పీటీసీ నార్ల రత్నాకర్, మోరీల్ శ్రీనివాస్,బాన్సువాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుభేర్, పోతంగల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుదం నవీన్, సీనియర్ నాయకులు డాక్టర్ ఎంఎ హకిమ్,తేల్ల రవికుమార్, మోరే కిషన్, బీర్కూర్ ధర్మ తేజ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూలికుంటపల్లి గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా యనమల గంగులప్ప ఎంపిక

ట్రైనెట్ న్యూస్ 07 ఆగస్ట్ 2026

ఆమడగూరు మండలంలోని పూలకుంటపల్లి ఆర్డిటి కమ్యూనిటీ భవనంలో కార్యాలయంలోఆదివారం రోజు రాత్రి 8 గంటలకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపికసమీక్షసమావేశము నిర్వహించారు

ఆమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప
మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు ఎమ్మార్పీఎస్
మండల గౌరవ సలహాదారులు రామాంజలు
ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో
పూలికుంటపల్లి గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులుగా యనమల గంగులప్ప ఎంపిక చేశారు
ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యులుఅధికార ప్రతినిధి పన్నా రమేష్ పూలికుంట దొడ్డప్ప
ప్రధాన కార్యదర్శి
సేవల బావాజీ ఉపాధ్యక్షులు శవల మునిరాజు సహాయ కార్యదర్శి సేవల సల్లప్ప ఇర్లశ్రీనివాసులు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పూలికుంటపల్లి ఎమ్మార్పీఎస్గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది

ఈ సందర్భంగా ఆమడగూరు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండలఅధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యనమల గంగులప్ప
మండల ఉపాధ్యక్షులుఎస్పీ నరసింహులు మండల గౌరవ సలహాదారులు జిరామాంజులు
మండల కమిటీ ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ నాయకులుఈ సందర్భంగా మాట్లాడుతూ
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిజాతీయ నాయకులు మాన్య శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ



ఆదేశాల మేరకు అలాగే శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి
ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బెనర్జీ మాదిగ శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ పలక ఆంజనేయులు
ఆదేశాల మేరకు
పూలికుంటపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక చేయడం జరిగింది
ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ 1994లో మాదిగ దండోరా ఉద్యమం ఏర్పడింది
వర్గీకరణ సాధించడానికి 32 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం తో ఉద్యమాల ద్వారా సాధించిన విజయాలుగుండె జబ్బుల పిల్లలకు ఉచితంగా ప్రభుత్వంతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ ఉచిత గుండె జబ్బుల ఆపరేషన్
ఏర్పాటు చేయడం ధర్నాలు రాస్తారో ఉద్యమాలు చేసి సాధించారు వృద్ధా పెన్షన్లు డప్పు కళాకారు చర్మకారులవికలాంగుల పెన్షన్లు 4000 రూపాయలు రూపాయల నుండి 15 వేల వరకు అర్హత ఉన్న వికలాంగులకుప్రతినెల మంజూరు చేయాలనిజాతీయ మందకృష్ణ ఎన్నో పోరాటాలు చేశారు వికలాంగులు పెన్షన్ ఎన్నో సాధించారుఎమ్మార్పీఎస్ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటిస్తామని తెలియజేశారుఅలాగే 2026సెప్టెంబరు 9 వ తేదీల్లో చలో వరంగల్ జాతీయ అమ ఎమ్మార్పీఎస్ సీనియర్లు ఆహ్వానము ఉద్యమము ద్రోహులను ఎమ్మార్పీఎస్ లో పనిచేసే ప్రస్తుతము వివిధ రాజకీయ పార్టీలతో క్రిఏసీలకంగా కొనసాగుతున్న వారిని తప్ప మిగతా ఎమ్మార్పీస్ పనిచేసి ప్రస్తుతం క్రియసీలకంగా కొనసాగుతున్న వారి తప్ప మిగతా వారందరినీ గుర్తు పెట్టుకుని ఆహ్వానము ఉందని ఎస్సీ రిజర్వేషన్ సాధనకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన మన సుదీర్ఘ పోరాటంలో అ గతంలో నిజాయితీగా శ్రమించి మనము నడిపిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో క్రమశిక్షణంగా పనిచేసే నిర్మాణంలో ఎమ్మార్పీఎస్ నిర్మాణంలో విద్యార్థిగా నిజాయితీగా శ్రమించి మనం నడిపిన ఎన్నో ఉద్యమాలలో తప్పకుండా గుర్తిస్తామని జాతీయ నాయకులు తెలిపారు
అమడగూరు మండలం నుండి సమీక్ష సమావేశానికి విజయవంతం చేయాలని పలువురు వ్యక్తులు కొనియాడారు
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ సూర్య దినపత్రిక విలేకరి దండు ఉత్తన్న జెకె పల్లి మాదిగ రిజర్వేషన్ పోరాట సభ్యులు మహిళలు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులుబురుజు కుల్లయప్ప చెవుల వెంకటరమణ చెవుల బావాజీ తదితరులు

## శాసనసభ లో కన్నీరు పెట్టుకున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:



తెలంగాణ అసెంబ్లీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్చ మధ్యలో చైర్లో ఉండగానే భావోద్వేగురైకంటతడి పెట్టారు. ఉదయం అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మధ్యాహ్నం సభలో చర్చ కొనసాగింది. శాసన సభాపతి అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషించిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ,సహా పలువురు మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. నోటితో పలకరానటువంటి భాష వాడిన తాతా మధును డిస్మిస్ చేయాలని కోరారు. ఇక బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తాతా మధు వాడిన భాషను బీజేపీ ఖండిస్తోందని అన్నారు. స్పీకర్ పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. ఈ క్రమంలోనే సభ కొనసాగుతున్న సమయంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.

## సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్' మహాసభ విజయవంతం చేయాలి:టిజిఈజెఎసి



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 07:
ఉద్యోగుల హక్కుల సాధనే ధ్యేయంగా సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న"చలో హైదరాబాద్ -- హక్కుల సాధన సభ"ను విజయవంతం చేయాలని టిజిఈజెఎసి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం, గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిజిఈజెఎసి సెక్రటరీ జనరల్ ధరణికోట భగత్ మాట్లాడుతూ 2వ పిఆర్సీ అమలు, పెండింగ్ 6 డిఎల విడుదల, పూర్తిస్థాయి క్యాష్‌లెస్ ఈహెచ్ఎస్,ఓపిఎస్ పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు మరియు జీవో 317 బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్లు కానుకలు కాదని, శ్రమకు తగిన హక్కులని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ కోరారు. సన్న రకాల వరి సాగు చేసే రైతులు వివరాలు నమోదు చేయిస్తేనే క్వింటాలుకు రూ. 500 బోనస్ వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 30, 2026 చివరి తేదీలోపు ప్రతి రైతు తమ పొలాల వివరాలను నమోదు చేయించుకోవాలని, సందేహాల కోసం రైతువేదికను సంప్రదించాలని సూచించారు.

## డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ కోరారు. సన్న రకాల వరి సాగు చేసే రైతులు వివరాలు నమోదు చేయిస్తేనే క్వింటాలుకు రూ. 500 బోనస్ వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 30, 2026 చివరి తేదీలోపు ప్రతి రైతు తమ పొలాల వివరాలను నమోదు చేయించుకోవాలని, సందేహాల కోసం రైతువేదికను సంప్రదించాలని సూచించారు.

## సీఎం క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజలు చావు డప్పు కొడుతున్నారు: బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం కాదు, ముందుగా పాలనలో పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ ముందు చావు డప్పు కొడతామంటున్న కాంగ్రెస్ నాయకులు ముందుగా క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని, అక్కడ ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వానికే చావు డప్పు కొడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.అధికార మత్తులో ఉండి కాంగ్రెస్ నాయకులు ఇంకా మేలుకోలేకపోతున్నారని కల్లూరి రామచంద్ర రెడ్డి విమర్శించారు.ప్రజాసమస్యలపై నిలదీస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.సభకు వస్తున్న మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీత లక్ష్మారెడ్డి చీర కొంగు లాగి ప్రవర్తించిన పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత ధోరణి వీడి, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని, లేని పక్షంలో ప్రజల నుంచి తీవ్ర నిరసనలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

### ప్రశ్నించే గొంతులను నొక్కడం సిగ్గుచేటు

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:
బీజేవైఎం రాష్ట్రయువ మోర్చా సోమవారం రోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బీజేవైఎం నాయకులను దొంగల బంధించడం సిగ్గుచేటు. విద్యార్థులకు అందవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ మొండి బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ సర్కార్ గద్దె దిగాలి .100 రోజులలో విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా 1000 రోజులలో జరిగిన ఈ అవినీతి పాలనను ప్రజా పాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నదీ. విద్యార్థులకు రావలసిన మొండి బకాయిలను తక్షణమే చెల్లించకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని బీజేవైఎం మండల ప్రెసిడెంట్ ఫైళ్ళ ప్రశాంత్ హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, పొనగాని సూర్యప్రకాష్, బండారి సాయి, తదితరులు ఉన్నారు.ఖ




## సేవా కార్యక్రమాలతో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా 107వ జయంతి సందర్భంగా హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏడు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సేవా స్ఫూర్తిని చాటేలా వివిధ కార్యక్రమాలను చేపట్టి ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.



ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉషారాణి, కోశాధికారి నీలా పద్మ, ప్రాంతీయ కార్యదర్శి కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, చార్టర్డ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ, మారం అనిత, పద్మ, అనిత, సుకన్య, సత్యవతి తదితరులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస శేఖర్, కార్యదర్శి అంకిశెట్టి రమేష్, కోశాధికారి చిట్టిపోలు సురేందర్, ఐపీసీ కొండూరు శోభన్ బాబు, జిల్లా ఇన్‌చార్జ్ బచ్చు సతీష్, రీజియన్ చైర్మన్ గందే మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, పాంపాటి వెంకటేశం, దామోదర్, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి అండగా నిలవడం వాసవి క్లబ్‌ల ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో వాసవి క్లబ్ సభ్యులు, వాసవి వనితా క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.
జై వాసవి జై జై వాసవి

## ప్రభుత్వ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో అవకాశాల కోసం వినతిపత్రం అందజేత

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07/
స్టేట్,సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ నిర్ణయం అందరికీ తెలిసిందే దానిలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉండి వస్తున్న నోటిఫికేషన్స్, ఎలా చదవాలి,గ్రౌండ్ ప్రాక్టీస్ ఎలా చేస్తే మెరిట్ వస్తుంది అనే అనేకరకాల అంశాలను, సమస్యలను పరిష్కరిస్తూ తమదైన శైలిలో విద్యార్థులకు వాట్సాప్ మాధ్యమం ద్వారా ఉచిత ట్రైనింగ్ ఇస్తూ ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా నిస్వార్థంగా ప్రభుత్వం చేయలేని అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి దాదాపు 200 మంది వరకి ఉద్యోగాలను సాధించడంలో విశేష కృషి చేశారు అని అలాంటి సైనిక




యూత్ మోటివేషనల్ సొసైటీ సభ్యులకు ప్రభుత్వం ఏర్పాటు చేసే యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఉద్యోగ అవకాశాన్ని,సైనిక గ్రూప్ ద్వారా ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకుఆ సెంటర్లో చదువుకోవడానికి,సంస్థ సేవల ప్రభుత్వం గుర్తించి ఇంకొంతమంది దేశానికి సైనికులను తయారు చేయడంలో మాకు సహకరించాలి అని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి సంస్థ తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది దానికి వారు మీరు చేస్తున్న ఈ బృహత్కర కార్యానికి మావంతుగా ప్రభుత్వం ద్వారా,స్వతహాగా సహకరిస్తాము అని మీరు కోరినట్టు ట్రైనింగ్ సెంటర్ లో అవకాశాలను కల్పిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగం చేస్తూనే గ్రామీణ ప్రాంతాల్లోని యువతను తనదైన శైలిలో ప్రోత్సహిస్తు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దే ప్రసాద్ ముదిరాజ్ ను ఎంఎల్ఏ అభినందించారు.ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్ & జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్ గారు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత మిశ్రమ సహకార సంఘ భవన ఆవరణలో చేనేత సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహనిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు . అనంతరం చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ పద్మశాలి జాతిపిత , మాజీ మంత్రి , తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారి చివరి శ్వాస విడిచే వరకు పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడంకోసంభూమిపూజనిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సంఘం డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , గుర్రం మల్లేషం , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , ఏలే నిర్మల , ఏలే విశ్వనాథం , సాయిని వెంకటేష్ , ఏలూరి వెంకటేశ్వర్లు , రాపోలు వెంకటేష్ , చేనేత సంఘం అకౌంటెంట్ వళ్ళందాస్ రమేష్ , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## సాంబార్ లో పురుగులు.. అవాక్కైన కస్టమర్..

బోయిన్ పల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7 :
సికింద్రాబాద్ తాడ్బండ్ ఆంజనేయస్వామి ఆలయం సెంటర్ పాయింట్ లోని మహావీర్ టిఫిన్ అండ్ మీల్స్ లో ఓ కస్టమర్ కు వడ్డించినసాంబార్‌లోజలపురుగులు కనిపించిన ఘటన కలకలం రేపింది. టిఫిన్ తింటున్న సమయంలో సాంబార్‌లో చిన్నచిన్న పురుగులు కదులుతున్నట్లు గుర్తించిన కస్టమర్ వెంటనే హోటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వీడియో తీసినట్లు తెలిపారు. ఘటనపై ఫిర్యాదు అందడంతో కంటోన్మెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి ఆశిష్ చౌహాన్ హోటల్ లో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించినట్లు, సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు, హోటల్ యజమాని మాట్లాడుతూ తాము సుమారు 30 ఏళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నామని, గతంలో



తమపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు. సాంబార్ లో జిల్లపురుగు కనిపించిన విషయం వాస్తవమేనని, అది ఎలా జరిగిందో తమకు తెలియదని చెప్పారు. అధికారులు హోటల్‌ను తనిఖీ చేశారని, తమవైపు తప్పిదం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో కంటోన్మెంట్ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, స్వీట్ షాపుల్లో ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని




స్థానికులు కోరుతున్నారు. అయితే, ఒక ఘటన ఆధారంగా మొత్తం హోటళ్లపై ఆరోపణలు చేయకుండా, ప్రతి ఫిర్యాదును ఆధారాలతో పరిశీలించి వాస్తవాలు నిర్ధారించాలని పలువురు సూచిస్తున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ముడి పదార్థాల నిల్వ, ఫుడ్ లైసెన్సుల వంటి అంశాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏలేశ్వరం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన

### డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినాదాలతో చేపట్టిన కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7
ఏలేశ్వరం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థినులకు "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థినులకు గంజాయి, మత్తుపదార్థాలుమరియుఇతరమాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల కలిగే శారీరక, మానసిక, విద్యాపరమైన మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.
అలాగే డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే EAGLE టోల్ ఫ్రీ నంబర్ 1972కుసమాచారంఅందించాలని,
సమాచారంఅందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అనంతరం విద్యార్థినులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, "డ్రగ్స్ వద్దు బ్రో"







నినాదం చేయించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ టైమ్ సిబ్బంది, జూనియర్ కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

త్రినెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



మంగళవారం ,సెప్టెంబర్,08, 2026
www.trinetnews.com

## భూపతి మ్యూజికల్స్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీ గీతాల సంగీత విభావరి

### సాహిత్యం చూడకుండా ట్రాక్స్‌పై పాటలు పాడే గాయనీ గాయకులకు ప్రత్యేక వేదిక







**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
భూపతి మ్యూజికల్స్ ఆధ్వర్యంలో, శ్రీ భూపతి కృష్ణకుమార్ నిర్వహణలో తెలుగు, హిందీ సినీ గీతాలతో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. సాహిత్యం చూడకుండా ట్రాక్స్‌పై తెలుగు, హిందీ సినీ గీతాలు పాడగల గాయనీ గాయకులకు 'స్వాగతం--సుస్వాగతం' అంటూ నిర్వాహకులు ఆహ్వానం పలికారు.
సంగీతంపై ఆసక్తి, ప్రతిభ కలిగిన గాయనీ గాయకులకు తమ గాన ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాత, కొత్త తెలుగు మరియు హిందీ సినీ గీతాలతో సంగీత ప్రియులను అలరించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.
సెప్టెంబర్ 7న సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని శ్రీ కళా లలిత కళావేదికలో కార్యక్రమం జరగనుంది. సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## అన్నాస్‌పల్లిలో వైభవంగా ఎల్లమ్మ పోచమ్మ బోనాలు

**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్నాస్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ పోచమ్మ బోనాల వేడుకలు ఆదివారం రంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాల శివ(గణేష్ మొబైల్ షాప్)లింగంపల్లి రాఘవేందర్, లింగంపల్లి శివప్రసాద్, నేనావత్ నవీన్, పోతుగంటి బన్ని, దాసర్లపల్లి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా టీ ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, దళితరత్న అవార్డు గ్రహీత కంద పెద్ద నర్సింహ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



గ్రామంలో భక్తి శ్రద్ధలతో జరిగిన బోనాల వేడుకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో వడయార్వేది సమీపంలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## "గణేష్ మండపాలపై పోలీసుల ప్రత్యేక నిఘా.. భద్రతకు పెద్దపీట

**హైదరాబాద్‌లో గణేష్ మండపాలకు జియో ట్యాగ్. . పోలీసుల కీలక నిర్ణయం**

**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా భద్రతను మరింత పటిష్టం చేసేందుకు హైదరాబాద్‌లోని గణేష్ మండపాల వివరాలను జియో ట్యాగింగ్ చేయడంపై పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. మండపాల వద్ద భద్రత, విద్యుత్, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.




మండపాల నిర్వాహకులతో పోలీసుల సమన్వయ సమావేశాలు
సనత్‌నగర్‌లో పోలీసులు, GHMC, విద్యుత్ శాఖ అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం వరకు పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు. ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
మట్టి గణేష్ విగ్రహాలపై అధికారుల పిలుపు
ములుగు జిల్లాలో కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రసాయనాలు, కృత్రిమ రంగులతో తయారైన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితం కాకుండా పర్యావరణహిత విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు









## ఆలూరి విజయలక్ష్మికి 'వంశీ-భానుమతి జాతీయ సాహితీ పురస్కారం-2026'

### భానుమతి రామకృష్ణ 102వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ప్రముఖ రచయిత్రి, నటీమణి, దర్శకురాలు, నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, పద్మభూషణ్ డా. పి. భానుమతి రామకృష్ణ 102వ జయంతిని పురస్కరించుకుని లి'వంశీ-భానుమతి జాతీయ సాహితీ పురస్కారం-2026'లిను ప్రముఖ రచయిత్రి, సామాజిక సేవావేత్త, గైనకాలజిస్ట్ డా. ఆలూరి విజయలక్ష్మికి ప్రదానం చేయనున్నారు.
వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో లేఖిని తెలుగు రచయిత్రుల మహావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించనున్నారు.
కార్యక్రమానికి తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. వోలేటి పార్వతీశం సభకు అధ్యక్షత వహించనుండగా, రచయిత్రి డా. అమృతలత సభను ప్రారంభించనున్నారు. ప్రముఖ సినీ




దర్శకుడు రేలంగి నరసింహారావు విశిష్ట అతిథిగా పాల్గొననున్నారు.
వంశీ సంస్థల వ్యవస్థాపకుడు కళాబ్రహ్మ శిరోమణి డా.వంశీరామరాజుస్వాగతోపన్యాసంచేయనున్నారు. ప్రముఖ రచయిత్రి శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. వంశీ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి శైలజ సుంకరవల్లి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారు.
ఈ సందర్భంగా భానుమతి రామకృష్ణ సాహిత్యం, నటనా వైదుష్యం, 'అత్తగారి కథలు', 'నాలో నేను' తదితర రచనలపై సాహితీవేత్తలు, రచయిత్రులు



ప్రసంగించడంతో పాటు భానుమతి ఆలపించిన పాటల ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.

## రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవ వేడుకలు

**-నెల్లుట్ల రవీందర్‌రావుకు 'రుద్ర-శివ జాతీయ ప్రతిభా పురస్కారం'**
**-సంగీత విభావరి, శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన**

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకునిప్రతిభాపురస్కారాలప్రదానోత్సవాన్ని సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు, కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రతిభావంతులను సత్కరించనున్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లుట్ల రవీందర్‌రావుకు 'రుద్ర-శివ జాతీయ ప్రతిభా పురస్కారం' ప్రదానం చేయనున్నారు. పలువురు ప్రముఖులు, సాహితీ, సాంస్కృతిక రంగాలకు చెందిన విశిష్ట అతిథులు సభా కార్యక్రమంలో పాల్గొననున్నారు.
మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు సంగీత విభావరి నిర్వహించనుండగా, అనంతరం 'శ్రీకృష్ణ రాయబారం' పూర్తి నాటకాన్ని ప్రదర్శించనున్నారు. రాత్రి 8 గంటలకు ముఖ్య అతిథుల సమక్షంలో సభా కార్యక్రమం, ప్రతిభా పురస్కారాల ప్రదానం జరగనుంది.
చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్‌లో సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి. కళాభిమానులు, సాహితీవేత్తలు,





సంగీత ప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు కోరా

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో 'టిబీఆర్ ఐకాన్ అవార్డ్స్'

### 15వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిభావంతులకు పురస్కారాలు, సర్టిఫికేషన్లు




**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ (ఇంటర్నేషనల్) 15వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'టిబీఆర్ ఐకాన్ అవార్డ్స్ అండ్ సర్టిఫికేషన్' కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన చిన్నారుల నుంచి వయోవృద్ధుల వరకు పలువురిని ఈ సందర్భంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ అదనపు డీసీపీ (అడ్మిన్-సీఏఆర్) రామదాసు తేజావత్, వంశీ ఇంటర్నేషనల్, వేగేశ్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. వంశీ రామరాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. గౌరవ అతిథిగా పీవీపీ అంజనీ కుమారి, ప్రత్యేక అతిథిగా కల్నల్ డా. పి. శ్రీనాగేష్ పాల్గొననున్నారు.
తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డా. చింతపట్ల వెంకటాచారి, ప్రత్యేక జ్యూరీ సభ్యుడు డా. టి.వి. అశోక్ కుమార్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాలకు టిబీఆర్




చీఫ్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ శాంతి వ్యవహరించగా, కల్చరల్ వింగ్ కో-ఆర్డినేటర్ మధుసూదన్ రావు కార్యక్రమ నిర్వహణలో సహకరించనున్నారు.
ఈ సందర్భంగా చుందూరు సుజాతకు టిబీఆర్ ఐకాన్ అవార్డు, ర్యాలి సాయిరాంకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, ఇందిరా శశిధర్‌కు టిబీఆర్ ఐకాన్ అవార్డు ప్రదానం చేయనున్నారు. పేపర్ కరెన్సీ నోట్లు, నాణేల సేకరణలో ప్రత్యేక అభిరుచికి డి.ఆర్.వి. ప్రసాద్ రావు, క్రీడా రంగంలో ప్రతిభకు జలసూత్రం వెంకటరావులను సత్కరించనున్నారు.
చిన్నారుల్లో హమ్మింగ్ ట్యూన్స్ ద్వారా పాటలను గుర్తించి పాడగల ప్రతిభకు బేబీ అక్షర ద్వితి మాదిరాజు, అసాధారణ అభ్యాస నైపుణ్యాలకు ఏడు నెలల చిన్నారి మాస్టర్ విహాంత్, ఐదేళ్లలోపు వయసులో వేగవంతమైన జ్ఞాపకశక్తికి మాస్టర్ రియాన్ష్ బుర్రా ప్రత్యేక గుర్తింపు పొందనున్నారు.
కార్యక్రమంలో భక్తిగాన శిరోమణి అనురాధ, బాల గాయని బేబీ నయన క్షేత్ర మాదిరాజు గాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1.30 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమై, సాయంత్రం 6.30 గంటలకు అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ--కళా వెంకట దీక్షితులు వేదికలో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఖ

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136